మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
28-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 173
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, బుధవారం, తిథి : దశమి తె.03.05 వరకు, నక్షత్రం: చిత్తా, మ : 02.43 వరకు, వర్జ్యం: సా.09.43-11.21 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.53-12.45 వరకు, రాహుకాలం: మ.12.19-01.57 వరకు

పీవోకే భారత్‌లో కలుస్తానంటోంది



వివరాలు.. 2లో

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని.. ఆ విషయాన్ని పాక్ మర్చిపోకూడదన్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంచలన వ్యాఖ్యలు

ప్రతిపక్షాలను చూస్తే జాలేస్తోంది

ప్రతిపక్ష పార్టీల్లో భయం కనిపిస్తోంది

శత్రువులంతా ఒక్కటయ్యారు

ఓటుబ్యాంకు రాజకీయాలకు బీజేపీ దూరం.. వారిని వదిలిపెట్టేదే లేదు..!'

బీజేపీకి కార్యకర్తలే అతిపెద్ద బలం

కేసీఆర్ కుటుంబ రాజకీయాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

కేసీఆర్ కుమార్తె బాగుండాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

ప్రజలు బాగుండాలంటే మాత్రం బీజేపీకి ఓటు వేయాలని

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ

భోపాల్, జూన్ 27 (మనం న్యూస్): 2014, 2019 ఎన్నికల్లో లేని భయం ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల్లో కనిపిస్తోందని, 2024లో బీజేపీకి ఓటేయాలనే ప్రజల సంక్షల్పాన్ని విపక్షాలు చూస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన బీజేపీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల పాట్నా వేదిక జరిగిన విపక్షాల సమావేశం గురించి ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక పార్టీలు రెచ్చిపోలేదని.. ఇప్పుడు శత్రువులంతా ఒక్కటయ్యారని ఆయన అన్నారు. ఒకరినొకరు తిట్టుకునే పార్టీలు ఇప్పుడు సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని ఆయన అన్నారు. వారిని చూస్తే జాలేస్తోందని ప్రతిపక్షాలపై ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల ముందు విపక్షాల ఐక్యతను ప్రధాని మోదీ కొట్టిపారేశారు. ప్రతిపక్షాల భయాల్ని చూస్తే 2024లో ప్రజలు మరోసారి బీజేపీకి ఓటేయాలనే సంకల్పం కనిపిస్తోందని ..మిగతా 2లో

ఒకేసారి ఐదు వందే భారత్ రైళ్లు..

రెండు రైళ్లను ప్రత్యక్షంగా ప్రారంభించగా.. మరో మూడు రైళ్లను వర్చువల్ ఈవెంట్ ద్వారా జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని

2

అమ్మ ఒడి.. నాలుగో విడత

నేడు తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి రూ.15,000 జమ

బటన్ నొక్కి అమ్మ ఒడి నిధులను విడుదల చేయనున్న సీఎం జగన్

అమరావతి, జూన్ 27 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పథకాల్లో ఒకటి- అమ్మ ఒడి. తమ పిల్లలను పాఠశాలు, కళాశాలల్లో చదివించే తల్లులకు ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించడానికి రూపొందించిన పథకం ఇది. దీనికింద ప్రతి సంవత్సరం 15,000 రూపాయలను ..మిగతా 2లో

వైసీపీ పతనం మొదలైంది

టిడిపిలో చేరనున్న కోటంరెడ్డి

లాంఛనంగా ఆహ్వానించిన పార్టీ నేతలు

అంగీకరించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నేను వైసీపీ నుంచి దూరమయ్యాకే టీడీపీ ఆహ్వానించింది.. : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు, జూన్ 27 (మనం న్యూస్): అధికార పార్టీ వైసీపీకి దూరంగా ఉన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని తమ పార్టీలోకి రావాల్సిందిగా టీడీపీ ఆహ్వానించింది. దీంతో ఆయన చేరిక దాదాపు ఖాయమై పోయింది. త్వరలోనే పార్టీలో చేరుతారని నేతలు తెలిపారు. నెల్లూరు జిల్లాలో టీడీపీ యువనేత నారా లోకేష్ ..మిగతా 2లో

బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్..

కేసీఆర్ మహారాష్ట్రలో డ్రామా చేస్తున్నారు

మహా రాజకీయాలపై కేసీఆర్ ప్రభావం ఏ మాత్రం ఉండబోదు

శివసేన నేత ఎంపీ సంజయ్ రౌత్

2

అధికారంలోకి వస్తే తూర్పుకాపుల లెక్కలు తీస్తాం

వంశధార నిర్వాసితుల్లో ఎక్కువమంది తూర్పుకాపులే..

వాళ్లు ఎక్కువగా వలసలు వెళ్తున్నారు: పవన్

'వారాహి యాత్ర'లో భాగంగా భీమవరంలో తూర్పుకాపు రాష్ట్రస్థాయి నాయకులతో భేటీ

పవన్ కళ్యాణ్‌కు అస్వస్థత

భీమవరం, జూన్ 27 (మనం న్యూస్) : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తనకు బలమైన జ్ఞాపకాలను ఇచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుకాపుల సంక్షేమానికి బీజం ఇక్కడే పడిందని చెప్పారు. 'వారాహి యాత్ర'లో భాగంగా భీమవరంలో తూర్పుకాపు రాష్ట్రస్థాయి నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమమే జనవాణి అని చెప్పారు. తూర్పుకాపులు తమ సమస్యలు ..మిగతా 2లో

175కి 175 స్థానాలు గెలవాలి

దొంగ ఓట్లను వెంటనే గుర్తించి తొలగించాలని దిశా నిర్దేశం

చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు మింగుడు పడదు

టెలి కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి, జూన్ 27 (మనం న్యూస్) : 175 నియోజకవర్గాల పార్టీ పరిశీలకులతో టెలి కాన్ఫరెన్స్‌లో మంగళవారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు సూచించారు. ఎన్నికల ఏడాదిలో పార్టీ పరిశీలకులు కీలకంగా వ్యవహరించాలని.. వారంలో కనీసం రెండు రోజులు నియోజకవర్గాల్లో ఉండి పని చేయాలని అన్నారు. పార్టీ పరిశీలకులపై సీఎం వైఎస్ జగన్ ఎంతో నమ్మకం, విశ్వాసంతో ఉన్నారన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎమ్మెల్యేలకు సంధానకర్తలుగా పని చేయాలని ..మిగతా 2లో

ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రూ.27 కోట్లతో ఒకే భవనంలో ప్రసాదం కౌంటర్లు, స్టాక్ పాయింట్

అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్

ఎక్స్ టెన్షన్ నిర్మాణం

దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

2

2

జడ్జిలకు శాలువాలు.. బొకేలు ఇవ్వొద్దు

మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

మంచిమాట

సంతోషం నేర్పలేని ఎన్నో విషయాలు కన్నీళ్లు నేర్పిస్తాయి.. గెలుపు నేర్పలేని ఎన్నో పాఠాలను ఓటమి నేర్పిస్తుంది. స్నేహం నేర్పలేని ఎన్నో జాగ్రత్తలను మోసం నేర్పిస్తుంది. అందుకే అంటారేమో ఏమి జరిగిన మన మంచికే అని..!

శుభోదయం

జడ్జిలకు శాలువాలు.. బొకేలు ఇవ్వొద్దు

చెన్నై, జూన్ 27 : రంగాలు ఎన్ని ఉన్నా.. ఏస్థాయి వారికైనా.. ఎంతటి అత్యుత్తమ స్థానంలో ఉన్నప్పటికీ.. వివాదం నెలకొంటే న్యాయం కోసం ఆశ్రయించేది కోర్టులనే. అందుకే.. జడ్జిలకు సంబంధించిన పలు మార్గదర్శకాలు ఉంటాయి. వారికి ఉండే పరిమితులు కూడా ఎక్కువే. మిగిలిన వారి మాదిరి వారు తమకంటూ వ్యక్తిగత జీవితం అన్నది ఉండదు. పలు పరిమితులతో వారి జీవనం ఉంటుంది. మిగిలిన రంగాల్లోని వారి మాదిరి వ్యక్తిగత ఇష్టాల్ని ఓపెన్ గా చెప్పుకునే వీలుండదు. ఇదంతా ఒక ఎత్తు అయితే..తాజాగా మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తుల విషయంలో న్యాయశాఖకు చెందిన అధికారులు ఎలా ఉండాలన్న దానిపై మార్గదర్శకాల్ని జారీ చేసింది. ఇందులో పలు అంశాల్ని ప్రస్తావించింది. అధికారుల ప్రవర్తనా నియమావళికి సంబంధించి తమిళనాడు స్టేట్ జ్యూడిషియల్ సర్వీస్.. పుదుచ్చేరి జ్యూడిషియల్ సర్వీస్ అధికారులకు మద్రాస్ హైకోర్టు ఒక సర్క్యులర్ జారీ చేసింది. అందులో న్యాయమూర్తులను కలిసే సమయంలో న్యాయ శాఖ అధికారులు ఏమేం చేయాలి? ఏమేం చేయకూడదన్న విషయాల్ని స్పష్టం చేసింది. ఆ మార్గదర్శకాల్ని చూసినప్పుడు.. న్యాయమూర్తులకు ఉండే పరిమితులు ఇట్టే అర్థమైపోతాయి. మిగిలిన వారి మాదిరి సోషల్‌గా ఉండలేని ఇబ్బంది కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది.

ఒకేసారి ఐదు వందే భారత్ రైళ్లు..

భోపాల్, జూన్ 27 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కరోజులోనే ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. భారతీయ రైల్వే ఒక్కరోజులో 5 వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించడం ఇదే మొదటి సారి. అంతకుముందు ఒకే రోజు రెండు వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించిన రికార్డ్ ఉంది. ఈసారి ఏకంగా 5 వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించింది భారతీయ రైల్వే. మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ భోపాల్‌లోని రాణీ కమలాపతి రైల్వేస్టేషన్ నుంచి ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అందులో రెండు రైళ్లను ప్రత్యక్షంగా ప్రారంభించగా, మరో మూడు రైళ్లను వర్చువల్ ఈవెంట్ ద్వారా ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో రెండు, కర్నాటకలో ఒకటి, బీహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలను కనెక్ట్ చేస్తూ ఒక రైలు, ముంబై-గోవా రూట్‌లో మరో వందే భారత్ ట్రైన్ ప్రారంభమైంది. ఇప్పటివరకు భారతదేశంలో 18 వందే భారత్ రైళ్లు తిరుగుతుండగా, తాజాగా ప్రారంభించిన 5 వందే భారత్ ట్రైన్స్‌తో ఈ సంఖ్య 23కి చేరుకుంది. తాజాగా ప్రారంభమైన వందే భారత్ రైళ్ల రూట్స్ చూస్తే మధ్యప్రదేశ్‌లో ఒకే రోజు రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభం అయ్యాయి. భోపాల్-జబల్‌పూర్, భోపాల్-ఇండోర్ వరకు రెండు వందే భారత్ ట్రైన్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే న్యూ-ఢిల్లీ భోపాల్ వందే భారత్ ట్రైన్ అందుబాటులో ఉంది. కర్నాటకలో రెండో వందే భారత్ రైలు ప్రారంభమైంది. ఈ రైలు బెంగళూరు నుంచి హుబ్లీ మీదుగా ధార్వాడ్ వరకు ఈ వెళ్తుంది. 490 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 13 నిమిషాల్లో కవర్ చేస్తుంది. ఇప్పటికే మైసూర్-చెన్నై రూట్‌లో వందే భారత్ ట్రైన్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ముంబై-గోవా మధ్య వందే భారత్ రైలు ప్రారంభం అయింది. ముంబై-గోవా వందే భారత్ ట్రైన్ ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉండగా, ఒడిషా రైలు ప్రమాదం కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే ముంబై నుంచి గాంధీనగర్, సోలాపూర్, సాయిన గర్ షిరిడీ, నాగ్‌పూర్-బిలాస్ రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ నడుస్తున్నాయి. ఇక బీహార్, ఝార?ండ్‌లకు మొదటి వందే భారత్ రైలు అందుబాటులోకి వచ్చింది. పాట్నా, రాంచీ రూట్‌లో వందే భారత్ ట్రైన్ ప్రారంభం అయింది. ఈ రెండు నగరాల మధ్య ఆరు గంటల్లో ప్రయాణించవచ్చు. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ నడుస్తున్నాయి. సికింద్రాబాద్-నాగ్‌పూర్, కాచిగూడ- బెంగళూరు, సికింద్రాబాద్-భువనేశ్వర్, సికింద్రాబాద్-పూణె రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ ప్రారంభం అవుతాయని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి.

పీవోకే భారత్‌లో కలుస్తానంటోంది

న్యూఢిల్లీ, జూన్ 27 : తరచూ అంతర్జాతీయ వేదికల మీద కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ తొండివాదనను వినిపించే పాకిస్తాన్‌కు తాజాగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జమ్ము వర్సిటీలో జరిగిన భద్రతా సదస్సుకు హాజరైన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని.. ఆ విషయాన్ని పాక్ మర్చిపోకూడదన్న రాజ్‌నాథ్.. పాక్ అక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపాలని అక్కడి ప్రజలు బలంగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కశ్మీర్ నుంచి ప్రపంచ దృష్టిని భారత్ మళ్లిస్తుందని పాకిస్తాన్ అంటుందని.. ఆ విషయం నిజమని తానుకూడా అంగీకరిస్తానని పేర్కొన్నారు రాజ్ నాథ్. పాక్‌కు తానో విషయాన్ని స్పష్టం చేయవాలని చెప్పిన రాజ్ నాథ్.. 'కశ్మీర్‌ను పట్టుకొని వేలాడటం ద్వారా ఎలాంటి ఫలితం ఉండదు. ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి. భారత్‌లో ఉన్న కశ్మీరీలు శాంతితోజీవనాన్ని సాగించటాన్ని పాక్ అక్రమిత కశ్మీర్‌లో ఉన్న ప్రజలు గమనిస్తున్నారు. అక్కడ వారిపై అణిచివేత కొనసాగుతోంది. కబ్జా చేసినంత మాత్రాన పీవోకే పాకిస్తాన్ సొంతం కాబోదు. పాక్ అక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగం. ఈ విషయాన్ని ఒకసారి కాదు మూడు సార్లు భారత పార్లమెంట్ తీర్మానం చేసింది' అంటూ పాత విషయాల్ని గుర్తు చేశారు. పాక్ అక్రమిత కశ్మీర్‌లో ఉన్న ప్రజలంతా తాము భారత్‌లో కలవాలని కోరుకుంటున్నట్లు పలుమార్లు టీవీల్లో చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. పీవోకేలోని ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాల్ని చూస్తుంటే.. భారత్‌లో కలిపేయాలని అక్కడ నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తుందన్నారు. అక్కడి ప్రజలు తమను భారత్‌లో విలీనం చేయాలని కోరటం చిన్న విషయం ఏమీ కాదన్న రాజ్ నాథ్ మాటలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.

ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

అమరావతి, జూన్ 27 (మనం న్యూస్):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం వైఎస్ జగన్ శుభవార్త చెప్పారు. కార్యాలయాలు, సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ తదితర చోట్ల వర్క్ చేస్తున్న ఉద్యోగులకు 5 రోజులు పనిచేసే విధానాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తున్నట్లు తెలిపారు. దీనిపై సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నేడు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉద్యోగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 వరకూ పనివేళలు ఉంటాయి. గతంలో పొడిగించిన గడువు ఈనెల 27తో ముగియనుంది. దాంతో ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు సర్కార్ మరో సంవత్సరం పొడిగించింది. దీంతో సీఎం జగన్‌కు ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2016లో తొలుత ఈ విధానాన్ని అప్పటి టీడీపీ సర్కార్ ప్రారంభించింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత సచివాలయం ఉద్యోగులు హైదరాబాద్ నుంచి అమరావతి వచ్చేలా ప్రోత్సహించేందుకు అప్పటి ప్రభుత్వం 5 రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టింది. ఏటా దాన్ని పొడిగిస్తూ వచ్చింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా మరో ఏడాది పొడిగించారు.

ప్రతిపక్షాలను చూస్తే జాలేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

మోడీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు కొన్ని నెలలు ఉండటంతో ప్రతిపక్షాలు ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం 'గ్యారెంటీ' అనే పదం పాపులర్ అవుతోందని.. ఈ మధ్య ఓ ఫోటో సెషన్ మీటింగ్ జరిగింది.. ఈ ఫోటోలు చూస్తే అందరూ కలిసి రూ.20 లక్షల కోట్ల అవినీతి చేయడం గ్యారెంటీ అని అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల పాట్నా సమావేశాన్ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, టీఎంసీ, కాంగ్రెస్, ఎన్సీపీల ఉద్దేశిస్తూ.. ఆ పార్టీలకు అవినీతికి సంబంధించిన హామీ మాత్రమే ఉందని, ప్రజలు అవినీతిపరులను శిక్షించే హామీని అంగీకరిస్తారా..? లేక అవినీతి చేసే పార్టీల హామీని అంగీకరిస్తారా..? తేల్చుకోవాలని ప్రధాని సూచించారు. గత వారం పాట్నాలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతత్వంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ మొత్తం 17 పార్టీల నేతల సమావేశం అయ్యారు. 2024 ఎన్నికల్లో బీజేపీని, ప్రధాని మోడీని అడ్డుకునేందుకు ఐక్యంగా పోరాడాలని అన్ని పార్టీలు అనుకుంటున్నాయి. ప్రతిపక్షాల ఐక్యంగా బీజేపీ ఓడించాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన మరో సమావేశం వచ్చే నెలలో సిమ్లాలో జరగబోతోంది. బుజ్జగింపులు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకూడదని బీజేపీ నిర్ణయించిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్లో నిర్వహించిన 'మేరా బూత్.. సబ్సే మజ్బూత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీకు కార్యకర్తలే అతిపెద్ద బలమని పేర్కొన్నారు. తాము ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయమని.. ప్రజలతో మమేకమయ్యేందుకు కఠిన వాతావరణ పరిస్థితులనూ ధైర్యంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. 'బీజేపీ కార్యకర్తలు.. పార్టీకే కాదు, దేశ లక్ష్యాలను సాధించడంలోనూ సహకరించే బలమైన సైనికులు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు దేశ ప్రయోజనాలే ప్రధానం. పార్టీకన్నా దేశమే పెద్దది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో బూత్ స్థాయి ఎంతో కీలకమని పేర్కొంటూ.. ఉన్నతస్థాయి విధానాల రూపకల్పనలోనూ అక్కడి సమాచారమే ప్రధానమని తెలిపారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో బీజేపీ గెలవనున్న నేపథ్యంలోనే ప్రతిపక్షాలన్నీ ఒకచోట చేరాయని విమర్శించారు. ఆ పార్టీలు అవినీతి, కుంభకోణాలకు హామీ ఇస్తాయని.. తాము మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టేదే లేదన్న హామీ ఇస్తున్నామన్నారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు భాజపా దూరం. మరోవైపు. ఉమ్మడి పౌరస్మృతి పేరిట కొన్ని పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయి. అయితే.. దేశాన్ని వేర్వేరు చట్టాలతో ఎలా నడపాలి? ఒకే కుటుంబంలోని సభ్యులకు వేర్వేరు నిబంధనలు పని చేయవు. రాజ్యాంగం కూడా సమాన హక్కుల గురించి చెబుతోంది. 'యూసీసీ'ని అమలు చేయాలని సుప్రీం కోర్టు కూడా సూచించింది. అయితే.. ప్రతిపక్ష పార్టీలు ఈ వ్యవహారంపై ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయి' అని ప్రధాని మోదీ విమర్శించారు.

సీఎం కేసీర్‌పై మోదీ విరుచుకుపడ్డారు..

సీఎం కేసీఆర్ కుమార్తె కవిత బాగుపడాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి.. మీ పిల్లల మంచి భవిష్యత్తుకు బీజేపీకి ఓటేయాలని అన్నారు. కవిత లిక్కర్ స్కాం.. ఈడీ రైడ్లను కూడా ఆయన ప్రస్తావించారు. భోపాల్ సభలో కుటుంబ రాజకీయాలను మోదీ మరోసారి తెరమీదకు తెచ్చారు.

వైసీపీ పతనం మొదలైంది

(మొదటిపేజీ తరువాయి)

యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లాలోని టీడీపీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో ఆ పార్టీ ముఖ్యనేతలు భేటీ అయి కోటంరెడ్డిని టీడీపీలోకి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. అందుకు కోటంరెడ్డి కూడా సుముఖత వ్యక్తం చేశారు. దీనిపై కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ పార్టీకి దూరంగా జరిగిన తనను టీడీపీ పార్టీలోకి ఆహ్వానించినందుకు తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అబ్దుల్ అజీజ్‌కు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రకు తనను నిర్వహించాలని టీడీపీ పార్టీ నాయకులు ఆహ్వానించడం సంతోషకరమన్నారు. నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సలహా సూచనలతో లోకేష్ పాదయాత్ర విజయవంతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను నా భూతో నా భవిష్యత్తు అన్న రీతిలో విజయవంతం చేస్తామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు.

వైసీపీ నుంచి దూరమయ్యాకే టీడీపీ ఆహ్వానించింది.. : కోటంరెడ్డి

నేను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యాక తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. నెల్లూరులో జరిగిన టీడీపీ నేతల సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీడీపీలో అంతా కలిసి కట్టుగా ఒకే తాటిపై పని చేస్తాం అన్నారు.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పాదయాత్రకు విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.

టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు రూపకల్పన చేస్తున్నాం అని తెలిపారు.. టీడీపీ హయాంలో నెల్లూరు నగర అభివృద్ధికి వేల కోట్లు వెచ్చించామని గుర్తుచేసుకున్నారు.. మా ప్రభుత్వం ఉన్నప్పుడే 70 శాతం పనులుపూర్తి చేశాం.. కానీ, మిగిలిన పనులు ఇప్పటికీ చేయలేక పోయారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో విమర్శల కంటే అభివృద్ధికే ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఇప్పటి వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు విసుగ్గా ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందనే నమ్మ కాన్ని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం ప్రకారం తాను నడుచుకుంటానని స్పష్టం చేశారు మాజీ మంత్రి నారాయణ. కాగా, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు చేరుకున్న విషయం విదితమే..

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ పార్టీ పతనం నెల్లూరు నుంచే మొదలైందన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన అనుచరులకు స్వాగతం పలికామని తెలిపారు. కాకాణి మంత్రి అయ్యాక పార్టీలో ముగ్గురు ఎమ్మెల్యేలు బయటకు వచ్చారన్నారు. మూడు ఎమ్మెల్సి స్థానాలను గెలిచామని అన్నారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ... నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర నెల్లూరు సిటీ నియోజకవర్గంలో విజయవంతంగా చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి రావడం చాలా సంతోషమన్నారు. నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీలోకి రావడం చాలా సంతోషమన్నారు. జగన్ ప్రభుత్వం మీద ప్రజలందరూ చాలా విసిగిపోయి ఉన్నారని పేర్కొన్నారు.

అధికారంలోకి వస్తే తూర్పుకాపుల లెక్కలు తీస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పినప్పుడు క్షుణ్ణంగా విన్నానని, వారి క్షోభను దగ్గరి నుంచి చూశానని అన్నారు. 'వంశధార నిర్వాసితుల్లో ఎక్కువమంది తూర్పు కాపులే. వాళ్లు ఎక్కువగా వలసలు వెళ్తున్నారు. దేశంలో ఏ నిర్మాణం వెనుకైనా ఉత్తరాంధ్ర తూర్పు కాపులున్నారు. వారి జనాభాపై ఒక్కో ప్రభుత్వం ఒక్కో లెక్క చెబుతోంది. ఏ ప్రాతిపదికన లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు. జనసేన వస్తే ముందుగా లెక్కలు తీస్తాం. తెలంగాణ సమాజంలోనూ తూర్పుకాపుల సంఖ్య ఎక్కువ. అందుకే సమాజానికి ఎంతో చేస్తున్న తూర్పు కాపులకు ఏదోఒకటి చేయాలని పరితపిస్తున్నాను అని పవన్ కల్యాణ్ అన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. వారాహి విజయ యాత్ర సాగిస్తున్న జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కాస్త అస్వస్థతతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైసీపీని గద్దె దించడం కోసం వారాహి యాత్రను ప్రారంభించిన పవన్ కళ్యాణ్ యాత్రలో భాగంగా జగన్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కోన సీమ జిల్లాల్లో జోరుగా వారాహి యాత్రను కొనసాగిస్తున్న పవన్ వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే టార్గెట్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పుట్టిస్తున్నారు. నరసాపురంలో వారాహి యాత్రను సాగించిన పవన్ కళ్యాణ్ నేడు స్వల్ప అస్వస్థతతో బాధపడుతున్నారు. ఈ యాత్రలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న ఆయన పెదఅమిరం లోని నిర్మలా దేవి ఫంక్షన్ హాల్‌లో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఉపవాస దీక్షలో ఉండడంతో నీరసించి పోయి స్వల్ప అస్వస్థతకు గురైనట్టు సమాచారం. ఈ క్రమంలోనే పవన్ అనారోగ్యం కారణంగా ఉదయం 11 గంటలకు నిర్వహించవలసిన భీమవరం నియోజకవర్గం నేతల సమావేశాన్ని వాయిదా వేశారు. ఇక ఈ సమావేశాన్ని మధ్యాహ్నం తర్వాత నిర్వహించనున్నట్టు జనసేన నాయకులు చెబుతున్నారు. ఇలా ఉంటే ఇతర పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు నేడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. ఇదిలా ఉంటే అసలు షెడ్యూల్ ప్రకారం ఈ రోజు పవన్ కళ్యాణ్ ఉదయం 11 గంటలకు భీమవరం నియోజకవర్గం నేతలతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. సాయంత్రం బహిరంగ సభ నిర్వహించాల్సి ఉంది. కానీ పవన్ కళ్యాణ్ అనారోగ్యం కారణంగా షెడ్యూల్లో స్వల్ప మార్పులు చేశారు. పవన్ కళ్యాణ్ అస్వస్థత నేపథ్యంలో జనసైనికులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, పవన్ కళ్యాన్ తన యాత్రను తిరిగి కొనసాగిస్తారని జనసేన నేతలు చెబుతున్నారు. కాగా ఏపీ ప్రజలను వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని పదేపదే కోరుతున్నారు పవన్ కళ్యాణ్.

ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అమరావతి, జూన్ 27 (మనం న్యూస్): మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ప్రసాదం పోటు తయారీ, ప్రసాదం కౌంటర్లు, స్టాక్ పాయింట్‌ను రూ. 27 కోట్లతో ఒకే భవనంగా నిర్మిస్తున్నామన్నారు. దేవాదాయ సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నామనికొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. రూ. 30 కోట్లతో రెండు ప్లోర్లుగా అన్నదానం భవనం, ఒకేసారి 1500 నుంచి 1800 మంది అన్న ప్రసాదం స్వీకరించే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. యాత్రికుల రద్దీని తట్టుకునేలా రూ. 20 కోట్ల అంచనాలతో అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్ ఎక్స్ టెన్షన్ నిర్మాణం చేపట్టిన్నట్లు పేర్కొన్నారు. ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నామని.. రూ. 28 కోట్లతో స్టెయిర్ కేస్ నిర్మిస్తున్నట్లు చెప్పారు.అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా నిర్వహించడానికి వీలుగా రూ. 6 కోట్లతో పూజా మండపం ఏర్పాటు. జులై రెండవ వారంలో టెండర్లు పిలుస్తున్నాం. విజయవాడ దేవాలయంలో ఒక మెగా వాట్ సోలార్ ఎలాంట్ త్వరలోనే ప్రారంభిస్తాం. రూ. 60 కోట్ల రూపాయిలతో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణం చేయనున్నాం. అదనంగా రూ.120 కోట్ల ఆలయ నిధులతో విజయవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధి చేస్తున్నాం. రీశెల్లంలో రూ.75 కోట్లతో క్యూ కాంప్లెక్స్ నిర్మాణం. రూ.35 కోట్లతో శ్రీశెల్లం మాడవీధులలో 750 మీటర్లు పొడవుతో సాల మండపాలు నిర్మాణం. శ్రీ కఅష్ణదేవరాయల కాలంలో సాల మండపాల నిర్మాణాలు జరిగాయి. మళ్లీ సీఎం వైఎస్ జగన్ హయాంలో నిర్మించబోతున్నాం. కాణిపాకంలో రూ. 3.60 కోట్లతో అన్నదానం కాంప్లెక్స్. రూ. 4 కోట్లతో క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలు. శ్రీవాణి ట్రస్టుపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. శ్రీవాణి ట్రస్టుపై వచ్చిన నిధులని ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణాలకి ఉపయోగిస్తున్నాం. శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 ఆలయాలు మంజూరు చేశాం. ఆలయాల పాలనా వ్యవహారాల్లో గత సంవత్సర కాలంలో ఎన్నో కీలక సంస్కరణలు చేపట్టాం. ప్రీ ఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకి చెక్ పెట్టాం. ఆలయాలలో ప్రతీ మూడు నెలలకి సిబ్బంధి అంతర్గత బదిలీలు చేయాలని ఆదేశించాం. ఆలయాలలో ఆభరణాలపై రూ. 450 కోట్ల సీజీఎఫ్ నిధులతో గత నాలుగేళ్లగా కొత్త ఆలయాల నిర్మాణాలకి, పురాతన ఆలయాల పునరుద్దరణ చేపట్టాం. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గత ఏడాది కాలంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, కొత్త ఆలయాల నిర్మాణాల కోసం 270 కోట్ల సీజీఎఫ్ విడుదల చేశాం' అని తెలిపారు.

అమ్మ ఒడి.. నాలుగో విడత

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తూ వస్తోంది. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఈ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. వరుసగా నాలుగో సంవత్సరం కూడా ఈ నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేయనుంది. దీనికోసం బుధవారం పార్వతిపురం మన్యం జిల్లాలోని కురుపాంలో బహిరంగ సభను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఈ సభలో పాల్గొననున్నారు. బటన్ నొక్కి అమ్మ ఒడి నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సభలో పాల్గొనడానికి వైఎస్ జగన్ నేడు ఉదయం కురుపాం బయలుదేరి వెళ్లనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి, అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో కురుపాం బయలుదేరి వెళ్తారు. 10 గంటలకు చినమేరంగి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సభ వేదిక వద్దకు వెళ్తారు. అక్కడ ప్రజల మధ్యే అమ్మఒడి నిధులను విడుదల చేస్తారు. ఈ సభ కోసం ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ తలశిల రఘురాం, కురుపాం శాసన సభ్యురాలు, మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి, ఎమ్మెల్యే అలజంగి జోగారావు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.. తదితరులు ఇప్పటికే జగన్ సభ కార్యక్రమాల గురించి పర్యవేక్షించారు. సభా వేదికను పరిశీలించారు. ఈ సభకు రెండు లక్షల మంది వరకు ప్రజలు హాజరయ్య అవకాశాలు ఉన్నాయి.

175కి 175 స్థానాలు గెలవాలి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. జగనన్న సురక్ష, ఓటర్ల జాబితా సవరణ, దొంగ ఓట్లు తొలగింపు, అర్హులైన వారిని ఓటర్లుగా చేర్పించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. నియోజకవర్గాలలో నెలకొనే సమస్యలు, పార్టీ అంతర్గత వ్యవహారాల విషయాలలో అధిష్టానం తరపున సమన్వయం చేయాలన్నారు.

రామసముద్రంలో అమానుష ఘటన...

- మహిళ వేధిస్తోందని స్టేషన్‌కు వెళ్లిన రైతుకు చేదు అనుభవం..
- ఫిర్యాదు తీసుకోకుండా నీపైనే కేసు ఉందన్న సీఐ, ఎస్ఐ
- పోలీస్ స్టేషన్ ఎదుటే విషం తాగిన రైతు
- మదనపల్లి ఆస్పత్రికి తరలించిన పోలీసులు..
- పరిస్థితి విషమించడంతో బెంగుళూరుకు రెఫర్

మదనపల్లె క్రైమ్, జూన్ 27, మనం న్యూస్: పోలీసులకు అమాయకులు దొరికితే చాలు వాళ్ల జీవితాలతో ఆడుకునేస్తారు. తప్పంతా తనపై పెట్టుకుని ఓ మహిళ తనను వేధింస్తోదని స్పందనలో పోలీసులకు అర్జీ ఇవ్వడంతో రెచ్చి పోయారు. స్టేషన్కు వచ్చి సమాధానం చెప్పాలని సిఐ, ఎస్ఐలు బెదిరిం చారు. దీంతో ఆ రైతు దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. ఫిర్యాదు చేసిన మహిళ తన వద్ద వేలకు వేలు తినేసి, కొంప కొల్లేరు చేసిందని పలుమార్లు పోలీసు లకు మొత్తుకున్నా పోలీసులు బాదితునికి న్యాయం చేయలేదు. నీ పైనే మహిళ కంప్లైంట్ ఇచ్చిందని, స్టేషన్కు వస్తే రా.. లేకుంటే మేమే వచ్చి తీసుకొస్తామని బెదిరించడంతో ఆ రైతు దిక్కుతోచక పోలీస్ స్టేషన్ కు వెళ్లాడు. తనను మహిళా అన్ని రకాలుగా వేధిస్తోందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నువ్వేమి కొత్తగా ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదు అంతకు ముందే నీ పైనే ఆమె ఫిర్యాదు చేసిందని పోలీసులు చెప్పడంతో అవాక్కు అవ్వడం రైతు వంతు అయ్యింది. ఇక తనకు న్యాయం జరగదని భావించిన ఆ రైతు పోలీస్ స్టేషన్ వద్ద విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గమనించిన పోలీసులు బాధితున్ని వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి తరలించగా అక్కడ కూడా అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో బెంగళూరుకు తరలించారు. రామస ముద్రంలో మంగళ వారం ఉదయం తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధి తుడు, అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామ సముద్రం మండలం కాప్పల్లికి చెందిన జె. నారాయణప్ప కుమారుడు రైతు జె.రాజప్ప(45) మంగళవారం ఉదయం రామసముద్రం పోలీస్ స్టేషన్ కు వెళ్లాడు. అదే మండ లం, గజ్జలవారిపల్లికి చెందిన వీరభద్ర భార్య కళావతి తనను వేధిస్తోందని నాపై అక్రమంగా అన్యాయంగా పిటిషన్లు పెట్టి అధికా రులతో ఫోన్లు చేయించి వేధిస్తున్నదని తెలిపాడు. ఇదివరకే ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు నీపైనే కేసు నమోదు చేయాలని పోలీసులు చెప్పడంతో అవాక్కయ్యాడు. తనకు న్యాయం జరగదని భావించి పోలీస్ స్టేషన్ లోనే విషం తాగాడు. తనచావుకు కళావతే కారణమని చెప్పాడు. వెంటనే స్టేషన్ లో ఉన్న సిబ్బంది బాషదితున్ని రామసముద్రం పీహెచ్ సికి తరలించారు. అనంతరం అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అనంతరం కుటుంబీకులు అతన్ని బెంగ ళూరుకి తరలించారు. ఇదిలా ఉండగా.. కాపల్లికి చెందిన రాజప్ప గజ్జల వారిపల్లి చెందిన వీరభద్ర భార్య కళావతి లు గత నాలుగు సంవత్సరాలుగా అన్యోన్యంగా ఉంటు న్నట్లు తెలిసింది. రాజప్పకు కళావతి కొంత నగదు ఇవ్వాల్చి ఉందని తెలి పింది.. ఏడాదిగా ఆర్థిక సంబంధాల విషయంగా గొడవ పడుతుం డడంతో రాజప్పపై కళావతి అనేక పర్యాయాలు కలెక్టర్, ఎస్పీలకు పిటిషన్ పెట్టడం, సీఐ, ఎస్ఐలు ఇతన్ని విసిగిం చడంతో విసిగిపోయిన రైతు రాజప్ప జీవితంపై విరక్తి చెంది తన చావుకు కళావతి వీరభద్ర మరికొందరు కారణమని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా పోలీసులు చేసే తప్పులు చేసేసి, కప్పిపుచ్చడానికి లేనిపోని ప్రయత్నాలు చేస్తు న్నారు. పోలీసు లది తప్పేమీ లేదని చెప్పే ప్రయ తం చేస్తున్నారు.. సాక్షాత్తు ఓ రైతు తనను మహిళ వేధి స్తోందని, పోలీసులు తనకు న్యాయం చేయడం లేదని బాధి తుడే ఆరోపిస్తున్నాడు. మదనపల్లి సబ్ డివిజన్లో పోలీసులు ఎస్పీ కను సన్నల్లో తప్పుడు కేసులు కడుతూ సామాన్యులపై పోలీసులు తమ వీర ప్రతా పం చూపిస్తున్నారనడానికి ఇది ఓ మచ్చుకు మాత్రమే.. ఏ పోలీస్ స్టేషన్లో చూసినా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఇతరత్రా నేరా రోపణల కేసులు, జిల్లా బహిష్కరణలు, పీడీ యాక్ట్‌లు ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు వేల మంది సామాన్యులపై కేసులు పెట్టి చట్టాన్ని పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారని పలువురు విమర్శిస్తూ తప్పుపడుతున్నారు.

మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను అరికట్టాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు
- సిపిఐ డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో నిరసన

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్: ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న భారత రాజ్యాంగాన్ని, చట్టాలను అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సి, ఎస్టి,మైనారిటీ ,మహిళలపై ,జర్నలిస్టులపై, పిల్లలపై జరుగుతున్న దాడులు, అగత్యాలు, అత్యాచారాలు, హత్యలే కారణ మన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎస్సీలపై, ఎస్టీలపై, మైనారిటీలపై, మహిళలపై దాడులు, అత్యాచారం, మానభంగాలు, హత్యలు విచ్చల విడిగా జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాని, అటు పోలీస్ యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు హెచ్చు మీరుతున్నదని తెలియజేస్తున్నాం. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలు మాత్రమే తమ దృష్టికి తీసుకొస్తున్నము. అందులో భాగంగానే సాక్షాత్తు హైకోర్టు సమీపంలోనే ఒక న్యాయవాదిని హత్య చేయడానికి పూను కోవడం జరిగింది, అన్నా మా సోదరిని వేధించకండి అని బాపట్ల జిల్లాలో 14 ఏళ్ల బాలుడు అమర్నాథ్ పై పెట్రోల్ పోసి సజీవ దహనానికి పాల్పడ్డారు, కరోనా వైరస్ సందర్భంగా ఒక ప్రభుత్వ డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగి నందుకు ప్రజలను రక్షించాల్సిన పోలీ సులే ఒక దళిత డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై చేతులు విడిచి హింసిం చారు, అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలి వరీ చేసిన ఘటన జరి గింది, ఒక్క ఉత్తరాంధ్ర జిల్లాలోనే ఏడు హత్యలు జరిగాయి, రాష్ట్రంలో ఒక ప్రక్క ఫ్రెండ్లీ పోలీసులని చెబుతూనే పోలీసుల రౌడీలాగా వ్యవ హరిస్తున్నారు, ఆశ్రమాల పేరుతో ,స్వాముల పేరుతో ,స్వాములు మహిళపై జరుగుతూనే ఉన్నది. రాష్ట్రంలో శాంతి భద్రత పైన, అట్రాసిటీ

కేసుల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు చర్చించకపో వడం చేయకపోవడం దురదృష్టకరం. కులంతార వివాహాలు చేసుకున్న దళిత కులం పేరుతో పరువు హత్యలకు పాల్పడు తున్నారు .రాష్ట్రంలో ఇన్ని దూరంగా తాలు జరుగుతున్న రాష్ట్ర పోలీసు యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందు తున్నాయి. అధికార పార్టీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలవగి దళితులకు సంబంధించిన కేసులన్నీ నిర్వీర్యం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు చెప్పుకుంటే కోకొల్లులుగా ఉన్నాయి వెలుగు లోకి వచ్చినవి కొన్ని వెలుగులోకి రానివీ మరెన్నో, దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అలాంటి వారి పైన ప్రతిపక్ష పార్టీల పైన ప్రజా సంఘాల నాయకులు పైన కక్షగట్టి పోలీసుల కేసులు పెట్టించడం జైల్లో పెట్టించడం భయభ్రాంతులు చేసి రాష్ట్రంలో స్వేచ్ఛను హరిస్తూ ఇబ్బందులకు గురి చేయడం జరుగుతు న్నది. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికట్టకపోతే పార్టీలకతీతంగా దళిత సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమ చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి. సి .గోపీనాథ్, కే. మణి, దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.యస్.) నగర కార్యదర్శి దాసరి చంద్ర ,నగర అధ్యక్షులు పెనుమూరు బాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే .విజయ్ గౌరీ, జామీలాబి, బి.కుమారి, పి.రఘు, మిన్ సన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు 14 ఏళ్ల పాలనే ప్రజలందరికీ పెద్ద నరకం

- జగనన్న పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి ఓర్వలేకే నాలుగేళ్ల నరకం అంటూ నేడు కొత్తగా ప్రచారం
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఎద్దేవా

తిరుపతిటౌన్,జూన్ 27, మనం న్యూస్: తిరుపతి నగర పాలక సంస్థ 22 వ డివిజన్ లో మంగళవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇంటింటికీ పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో భూమన కరుణా కర రెడ్డి మాట్లాడారు. జగనన్న పాలనలో పేద ప్రజలంతా సంతృప్తికర జీవితాన్ని గడుపుతున్నారని భూమన అన్నారు. దాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు, ఆయనకు ఒత్తాసు పలికే పవన్ కల్యాణ్ వారిష్టమొచ్చినట్టు... ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై బూతు ల పంచాగాన్ని ఎత్తుకుని విషాన్ని వెళ్లగక్కుతున్నారని భూమన దుయ్యబట్టారు. చంద్రబాబు కొత్తగా నాలుగేళ్ల నరకం అనే కొత్త ప్రచార కార్యక్రమాన్ని తీసుకొచ్చడాని ఆక్షేపించారు.

చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ప్రజలు నరకాన్ని చవిచూశారు కాబట్టే నరకాసురుని వధించి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పట్టం కట్టారన్నారు. చంద్రబాబుకు, ఆయన్ను మోసే పెత్తందార్లకు, ఆయనకు అండగా నిలుస్తున్న ప్రతిఘాతక శక్తులకు నిజంగా జగనన్న పాలన నరకమే అని వ్యంగాస్త్రాన్ని సంధించారు. పేద ప్రజలకు మేలు చేయాలన్న జగనన్న సంకల్పం.. ఖచ్చితంగా పెత్తందార్లకు నరకంగా ఉంటుందన్నారు. తాను పెత్తందార్లవైపే నని, పేదలకు వ్యతిరేకమని చంద్రబాబు మరొకసారి ప్రకటించుకున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎన్ని వేషాలు వేసినా, తల్లకిందులుగా తపస్సు చేసినా జగన్ మోహన్ రెడ్డి ని ఓడించలేరని భూమన పేర్కొన్నారు. అత్యంత సుందరంగా రోడ్ల నిర్మాణం... గతంలో కురిసిన వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ప్రాంతంలో పర్యటించి, యుద్ధ ప్రాతిపది కన రోడ్లను పూర్తి చేయాలని ఆదేశించారని భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఈ డివిజన్ లో రోడ్ల న్నింటినీ అత్యంత సుందరంగా నిర్మించినట్టు చెప్పారు. స్థానికులు ఆనం దంగా వున్నారు. దీంతో జగనన్న పాలన పట్ల ప్రజలంతా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్న అధికారంలో కొనసాగాలని ప్రజలు భావిస్తున్నారని భూమన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ శిరీష,డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పాల్గొన్నారు.

కుప్పంలో ఘనంగా 514 వ కెంపేగౌడ జన్మదిన వేడుకలు

కుప్పం, జూన్ 27, మనం న్యూస్ : కేంపేగౌడ జన్మదినాన్ని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గ వక్కలిగర సంఘం ఆధ్వర్యంలో గుడుపల్లి రోడ్డులో వెలసిన చాముండేశ్వరి ఆలయం నుండి భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. కేంపేగౌడ చిత్రపటాన్ని పుష్ప పల్లకీగా అలంకరించి, డప్పు వాయిద్యాల నడుమ పట్టణంలో ఊరెగించారు. కుప్పం ఆర్టీసి బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి పంచిపెట్టుకున్నారు.. అనంతరం అంబికా కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, గుడిపల్లి జెడ్పిటిసీ కృష్ణమూర్తి, శాంతిపురం జెడ్పీటీసీ శ్రీనివాసులు పెద్దసంఖ్యలో వక్కలిగర సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



జూలై 3న శ్రీమద్ భాగవతం ప్రవచనం ప్రారంభం

- జూలై 2న ముగియనున్న గరుడ పురాణ పారాయణం

తిరుమల,జూన్ 27, మనం న్యూస్: టీటీడీ చేపట్టిన పారాయణ యజ్ఞంలో భాగంగా జూలై మూడవ తేదీన తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీమద్ భాగవతం ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానుంది. కాగా, ఈ ఏడాది జనవరి 2న ప్రారంభమైన గరుడ పురాణ పారాయణం జూలై రెండో తేదీన ముగియనుంది. నాదనీరాజన వేదికపై సాయంత్రం 6 నుండి 7 గంటల మధ్య శ్రీమద్ భాగవతం కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాథ శర్మ ప్రవచనం చేస్తారు. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం శాస్త్ర పండితులు కెవి.శేషాచార్యులు, పివిఎస్ఎన్. మారుతి శ్లోక పారాయణం చేయనున్నారు.

నిత్య అన్నదానానికి 1,27,000 రూపాయలు విరాళం

కాణిపాకం, జూన్ 27, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం -1,27,000/- రూపాయలు, దాత - ఎస్ఎస్ ప్రసాద్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులు శ్రీలక్ష్మీ , మదనపల్లె వాస్తవులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, సురేష్, తదితరులు ఉన్నారు.

ఘనంగా హెలెన్ కెల్లార్లీ జన్మదిన వేడుకలు

కుప్పం, జూన్ 27, మనం న్యూస్: చెవులు ఉన్న వినలేని,నోరు నా మాట్లాడలేని మూగతనం ప్రకృతిని చూడలేని కన్నులు అలాంటి వారి జీవితాలలో వెలుగులు నింపాలనే దృఢ సంకల్పంతో హెలెన్ కెల్లారి చెవిటిఅంధత్వం కోసం ఎంతగానో కృషి చేసి వారికంటూ ఒక మార్గ నిర్దేశాన్ని చూపించారు. అలాంటి హెలెన్ కెల్లారి జన్మదిన వేడుకలను బుధవారం నాడు గుడిపల్లి మండలం చిన్న శెట్టిపల్లి గ్రామంలోని విక్టరీ డఫ్ అండ్ డం పాఠశాల వారు కుప్పంలో ఆమె జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లారి మూగ , చెవిటి అందుల పిల్లల కోసం ఆమె చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ కుప్పం పట్టణంలో పిల్లలు మరియు పాఠశాల సిబ్బంది ర్యాలీగా ఏర్పడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు కుప్పం లోని ప్రజలు అదేవిధంగా స్థానిక రక్షణ అధికారి శివకుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేష్, విక్టరీ బోర్డింగ్ స్కూల్ కరస్పాండెంట్ జి.గోవిందరాజులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 4న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ, హెలిప్యాడ్‌ల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

చిత్తూరు, జూన్ 27, మనం న్యూస్: జూలై 4న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లనుచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన ముం దస్తు ఏర్పాట్లలో భాగంగా అవసరమైన బహిరంగ సభ, హెలిప్యాడ్ నిమిత్తం పోలీస్ పెరేడ్ గ్రౌండ్, మెసానికల్ గ్రౌండ్ లను జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా బహి రంగ సభ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు హెలిపాడ్ మెసా నికల్ గ్రౌండ్ నందు ఏర్పాటు ను పరిశీలించి, గంగినేని చెరువు మరియు వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ,జేసి పరిశీలిం చారు. విజయా డైరీలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాటు కట్టుదిట్టశీగా చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, వాహ నాల పార్కింగ్,విఐపి వెహికల్స్ పార్కింగ్, ముఖ్యమంత్రి పర్యటన కు రూట్ మ్యాప్ లో గుర్తించిన ప్రాంతాలలో మరియు పార్కింగ్ ప్రదేశాల్లో బ్యారి కేడింగ్, ర్యాశీపుల ఏర్పాటు,హెలిప్యాడ్ ఏర్పాటు కు అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలని పీఆర్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు ఆర్డీఓ రేణుక,చిత్తూరు తహశీల్దార్ కిరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్పందనపై స్పందించని ఇద్దరు కార్యదర్శుల సస్పెండ్

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్: స్పందనపై, జగనన్నకు చెబుదాము కార్యక్రమంలో అందిన పిర్యాధులకు వెంటనే స్పందిం చాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 10 వ వార్డు సచివాలయములోని వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ కె. కిషోర్ బాబు స్పందన గ్రివేన్స్ ని ఈ నెల 23వ తేది నుండి ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు పలుమార్లు హెచ్చరించినను, సమస్యను పరిష్కరించక కాలయాపన చేసినందున, అదే విధముగా రాజీవ్ నగర్ జీవకోన 46/1 వార్డులోని కె.ఆనంద్, అమినిటీస్ సెక్రటరీ, స్పందన నందు వచ్చిన గ్రీవెన్స్ కి సమాధానమును ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి అనుమతి పొందక అతనే స్పందన పోర్టల్ నందు నిర్లక్ష్యముగా సమాధాన మును అప్లోడ్ చేసినందున సదరు గ్రీవెన్స్ మరలా రీ ఓపెన్ అయి స్పందన ఆడిట్ నందు మరలా వచ్చినందున ఇతనిని కూడా సస్పెండ్ చేస్తూ కమిషనర్ అర్డర్ ఇవ్వడం జరిగింది. కావున వార్డు సచివాలయ పరిధిలోని అందరు వార్డు సెక్రటరీలు స్పందన గ్రివేన్స్‌లకు సరియైన సమాధానముతో ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి అనుమతి పొంది సత్వరమే పరిష్కరించి, ఎప్పటి కప్పుడు స్పందన గ్రివేన్సులకు మానిటరింగ్ చేసుకొని పరిష్క రించ వలసినదిగా కోరడమైనదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు.

జగనన్న సురక్ష శిక్షణ కార్యక్రమం

రామసముద్రం,జూన్ 27, మనం న్యూస్: మండలంలో రామసముద్రం సచివాలయం 1, 2 మరియు ఎలవ నెల్లూరు పంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమం పై గ్రామ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కుసుమకుమారి, మండల వైసీపీ కన్వీనర్ భాస్కర్ గౌడ్,వైస్ ఎంపీపీ రమణారెడ్డి, జెసిఎస్ మండల ఇన్చార్జ్ నందకిషోర్ రెడ్డి, (ఎంఎల్ఓ నరేష్ మండల వాలంటీర్ల కోఆర్డినేటర్) ఈ కార్యక్రమానికి హాజరై 3 పంచా యతీలలోనూ గ్రామ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ వాలంటీర్లు గృహసారధులు సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి టోకెన్ ఇచ్చి మన పరిధిలోని సచివాలయంలో అధికారులు ఒకరోజు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆరోజు అక్కడికి ఆ లబ్ధిదారులను తీసుకొచ్చి ఆ రోజే పరిష్కారం జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా 11 రకాల సేవలు సచివాలయం ద్వారా అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మినికి సర్పంచ్ సుబ్బారెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు భాస్కర, రాధమ్మ,శమీ, మంజు నాథ్, నాయకులు ప్రభాకర్,కోల హరినాథ్, కృష్ణప్ప, శివ, నారా యణస్వామి, అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి విద్యావతి, లావణ్య, అలివేలమ్మ, గ్రామ వాలంటర్లు సచివాలయ సిబ్బంది మరియు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా

శ్రీ పద్మావతి చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

- టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

తిరుపతి(టీటీడీ), జూన్ 27, మనం న్యూస్: టీటీడీ నిర్మిస్తున్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దేశంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తయారవుతుందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. అలిపిరి సమీపంలో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు గడువు లోగా పూర్తి అయిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి నిర్మాణంకోసం సేకరించిన భూమిలో ఉన్న రుయా ఆసుపత్రి క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్స వార్డును పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణం వేగంగా పూర్తి చేయాల్సివు న్నందువల్ల ఈ వార్డును తాత్కాలికంగా మరో చోటికి తరలించాలని రుయా అధికారులకు సూచించారు. స్థలం గుర్తించి కొత్త భవనం నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈవో టీటీడీ అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మా రెడ్డి మీడియా తో మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబర్ లో ఆసుపత్రిని ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. అనుకున్న గడువు ప్రకారమే నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న చిన్న పిల్లల హృదయాలయం(గుండె చికిత్సల ఆసుపత్రి) ప్రపంచంలోని

ఉత్తమ ఆసుపత్రుల సరసన చేరిందని ఈవో వివరించారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 1450 గుండె ఆపరేషన్లు నిర్వహించి పిల్లలకు కొత్త జీవితం ప్రసాదించినట్లు చెప్పారు.అలాగే జీవన్ దాన్ కింద నాలుగు గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించా రని అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రిలో చిన్న పిల్లలకు సంబం ధించి గుండె చికిత్సలతో పాటు న్యూరో, న్యూరో సర్జరీ, పల్మనాలజి, యూరాలజి తదితర సూపర్ స్పెషాలిటీ సేవలు అందు బాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం ఈవో తన కార్యాలయంలో ఆసుపత్రి పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వర రావు, ఎస్ఈ వెంకటేశ్వర్లు,టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ లక్ష్మణ మూర్తి,చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఈఈ కృష్ణా రెడ్డి, రుయా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రవి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షణశాలకు లక్ష రూపాయలు విరాళం

కాణిపాకం, జూన్ 27, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 1,00,116/- రూపాయలు, దాత - నీలా శ్రావణ్ , బోడబండ్ల హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూప ర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులున్నారు.

విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపడానికి తల్లి దండ్రుల పాత్ర కీలకం

- హోప్ హైస్కూల్ హెడ్ మాస్టర్ గ్రేస్ నళిని

మదనపల్లి, జూన్ 27, మనం న్యూస్ : విద్యార్థులను క్రమం తప్పకుండ పాఠశాలకు పంపడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని హోప్ హై స్కూల్ హెడ్ మాస్టర్ గ్రేస్ నళిని అన్నారు. మంగళవారం హోప్ హై స్కూల్ (ఎయిడెడ్)లో విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా హెడ్మాస్టర్ గ్రేస్ నళిని మాట్లాడుతూ విద్యా ర్థులకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలన్నారు. పిల్లల అభ్యస నం వారి స్థాయిని ఎప్పటికప్పుడు తెలుసుకో వాలన్నారు. అనం తరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న జగనన్న అమ్మ వాడి, జగనన్న విద్యాకానుక వివిధ సంక్షేమ పథకాల గురించి తలి దండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు భారతి, సుగుణమ్మ, రాజ్ కుమార్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 474 ప్రభుత్వ జూనియర్, కెజిబివి, మోడల్ స్కూల్స్ ఉండగా అందులో 210 కళాశాల లకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ లేకపోవడం వలన వాటిలో విద్యాబోధన సక్రమంగా జరగడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటర్మీ డియట్ విద్యలో 2,560 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్ల తో కాలం గడిపే స్తున్నదని తక్షణమే వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లకు పాఠ్యపుస్తకాలు ముద్రించి ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి ఇప్పటి వర కు కనీసం ఇండెంట్ ను కూడా పెట్టకపోవడంతో జూనియర్ కళా శాలలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం జీఓ నెంబర్ 77ను తీసుకుని వచ్చి ప్రయివేటు విద్యా సంస్థల్లో ఎంఏ, ఎమ్మెస్సీ, ఎం.టెక్, ఎంఫార్మసీ లాంటి కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ (విద్యా దీవెన) స్కాలర్షిప్ (వసతి దీవెన) ఎత్తివేశారని, ఆ పథకాలను యథా విధిగా అర్హులైన ప్రతి పేదవిద్యార్థికి అమలు చేయా లన్నారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.రవి, ఉపాధ్యక్షుడు అక్బర్, తేజ, నాయకులు అశోక్, పృథ్వి, సునీల్ నాయక్, రాహుల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

అనధికారిక నిర్మాణాలను ముందే గుర్తించి చర్యలు తీసుకోండి

- కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 27, మనం న్యూస్: తిరుపతి నగరంలో అనాధికారిక నిర్మాణాలను ముందే గుర్తించి నోటీసులు ఇచ్చి నిర్మా ణాలను ఆపాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేని భవన నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది గుర్తించి నోటీ సులు జారీ చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పెండింగ్‌లో వున్న టి.డి.ఆర్. బాండ్లు త్వరగా అందజేయా లన్నారు. అదేవిధంగా నగరంలో ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని, ట్రేడ్ లైసెన్సులను రెనెవ్యుల్ చేయించడం, కొత్త దుఖాణాలకు ట్రేడ్ లైసెన్సు లు తీసుకునేల తగు చర్యలు చేపట్టాలన్నారు. అడ్వర్టైజింగ్ బాకాయిలపై దృష్టి సారించాలని తిరుపతి నగరపాలక సంస్థ

కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ బాల సుబ్రహ్మణ్యం, టి.పీ.ఓ.లు, ప్లానింగ్ విభా గం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు రామకుప్పం పోలీస్‌స్టేషన్ ఎదురుగా దళిత నేతలు నిరసన

రామకుప్పం, జూన్ 27, మనం న్యూస్ : రామకుప్పం మండలం, ఉన్సి గాని పల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అయిన మహదేవి, ఆమె భర్త జయశంకర్లను ఎస్. ఐ బి. కృష్ణయ్య కులం పేరుతొ దూశించి నందుకు ఆయనను విధులు నుండి సస్పెండ్ చేయాలని నేడు రామ కుప్పం పోలీస్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు దళిత టిడిపి నేతలు తెలిపారు వైసిపి నేతలు తమపై దాడిచేసిన వారిపై చర్య లు తీసుకొని న్యాయం చేయాలని రామకుప్పం ఎస్ఐనీ కోరినా పట్టిచు కొలేదని న్యాయం కోసం కుప్పం న్యాయస్థానంలో న్యాయమూర్తిని ఆశ్రయించారు. దీనిపై ఆగ్రహించిన రామ కుప్పం ఎస్సై కుప్పం న్యాయ స్థానం ఆవరణలోనే బాధిత మహాదేవి, జయశంకర్‌లపై రెచ్చిపోయి చేసిన దుహంకారంతో చేసిన అనుచిత వ్యాఖ్యలు, మహాదేవి జయశంకర్ పై బెదిరింపులు దాడికి యత్నించాడని వెంటనే అక్కడే ఉన్న గౌరవ న్యాయమూర్తి గారికి తెలియచేశామన్నారు, జరిగిన సంఘటనపై కుప్పం సిఐ, డిఎస్పి, జిల్లా ఎస్. పికి ఫిర్యాదు చేసినా ఇంతవరకు రామకుప్పం ఎస్ఐ కృష్ణయ్యపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకో లేక పోవడంతో ఎస్ఐటిడిపి పార్టీ కుటుంబ సభ్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు, ఇతర తప్పుడు కేసుల నమోదుకు నిరసనగా, ఇది వరకే ఎస్ఐపై పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకొని న్యాయం చేయడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అధిష్టానం ఆదేశాలతో నేడు అనగా బుధవారం ఉదయం 10 గంటలకు రామకుప్పం పోలీస్ స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించుటకు కావున నియోజక వర్గంలో టిడిపి కుటుం బ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏ.ఆనం దరెడ్డి పట్రా నారాయణ జయశంకర్ దళిత నేతలు పాల్గొన్నారు.

దళిత, క్రైస్తవులపై దాడుల్ని కందిస్తున్నాం

- దేశంలో శాంతియుతమైన వాతావరణం నెలకొల్పాలి

తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 27, మనం న్యూస్ : దేశంలో శాంతి భద్రతలు లోపించి దళితులపై క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దేశంలో శాంతి భద్రతలను కాపాడాలని మతోన్మాదుల నుంచి దేశాన్ని ప్రజలను కాపాడాలని ఆంధ్ర ప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎల్లమంచిలి ప్రవీణ్ అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన పత్రిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ మణిపూర్ రాష్ట్రంలో దళితులపై, క్రైస్తవులపై జరుగుతున్న దాడుల్ని ఖండిస్తూ కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి అని మరియు శాంతియుతమైన వాతావరణం నెలకొల్పాలని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దాడులు చేయ డం చర్చిలను తగలబెట్టడం ,చర్చ్ లను పడ గొట్టడం వంటి దుశ్చ ర్యల్ని ఖండిస్తున్నామని ఇటువంటి పరిణా మాలు దురదృష్టకరమని అన్నారు. ఎక్కడో అడవులకు పారిపోయి అక్కడ ప్రార్థనలు నిర్వహి స్తున్నారని వర్షంలో ప్రార్థనలో నిర్వహిస్తున్నారని రోడ్లపైనే ప్రార్థనలు నిర్వహిస్తూ

శాంతియుతంగా వారు చేసే విన్నపాన్ని ప్రభుత్వం పట్టించు కోవాలని కోరారు. ఈ పత్రికా సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎల్లమంచిలి ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు వైఎస్ఆర్సిపి జోన్ కోఆర్డినేటర్ ఎన్ పి దేవదానం ,సహాయ కార్య దర్శి బిషప్ సిహెచ్ మోజెస్ కోశాధికారి బిషప్ విక్టర్ పాల్ ఈసీ మెంబర్ బిషప్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో

అవసరమైన చోట్ల బర్రెల గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు, జూన్ 27, మనం న్యూస్ : జిల్లాలో ఎస్సీ ఎస్టీ గ్రామాలలో అవసరమైన చోట్ల బర్రెల గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ నుండి డిఆర్ఓ.ఎన్. రాజశేఖర్‌తో కలిసి ఎస్సి,ఎస్టీ గ్రామాల లో అవసరమైన చోట్ల బర్రెల గ్రౌండ్స్ ఏర్పాటు, 22 ఏ, ఏపీ సేవ - మీసేవ, రీ సర్వేపై ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, డిఐఓలు వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ గ్రామాలలో అవసరమైన చోట్ల బర్రెల గ్రౌండ్స్‌కు సంబంధించి భూములను పరిశీలించి వెంటనే సంబందితా ఎస్సి, ఎస్టీ గ్రామాలకు అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఇంకా కొన్ని మండలాల పరిధిలో గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా జులై మూడో తేదీ నాటికల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 22 ఏ కేసులకు సంబంధించి ఆ న్ లైన్ లో పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. ఏపీ సేవలు మీ సేవలకు సంబంధించి ఎక్కడ కూడా పెండింగ్ లేకుండా అన్నిటిని జీరో చేసేలా చర్యలు తీసుకోవాలని సంబందితా అధికారులను ఆదేశించారు. మీసేవ ఏపీ సేవ లకు సంబంధించిన కేసులను మండల సర్వేయర్లు, డీఐవోలు త్వరగా

పూర్తి చేయాలి అన్నారు. డి యల్ ఆర్ సి(డిస్ట్రిబ్యూట్ ల్యాండ్ రిజిస్టర్స్) కి సంబంధించి ఇంకా 105 గ్రామాల్లో పెండింగ్ ఉందని, జూన్ నెల ఆఖరుకు 70 గ్రామాల్లో డిఎల్ఆర్ పూర్తి చేయాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 40 గ్రామాల్లో మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన గ్రామాల్లో కూడా ఈ నెల ఆఖరి కల్లా పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్‌లను ఆదేశిం చారు. డీఎల్ ఆర్ పెండింగ్ లో ఉన్న గ్రామా లను కూడా మూడు రోజు ల్లోగా పూర్తి చేసి రిపోర్టును జిల్లా కలెక్టరేట్ కు పంపించాలని మండల సర్వేలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే భూమి రికార్డ్స్ ఏడి.గౌస్ బాషా, మురళి, వాసు,పద్మజ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, గిరి, తదితరులు పాల్గొన్నారు.

భాను ప్రకాష్ రెడ్డి బీజేపీకి అధికార ప్రతినిధా లేక టీటీడీకి అధికార ప్రతినిధా ? : కిరణ్ రాయల్

- పవన్ కళ్యాణ్ శ్రీవాణి ట్రస్ట్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టడానికి భాను ప్రకాష్ మిత్రపక్షమా లేక అధికార పక్షమా..
- శ్రీవాణి ట్రస్టులో ఏ అవినీతి జరగలేదని భాను ప్రకాష్‌కు సోము వీర్రాజు చెప్పమని చెప్పారా..
- బిజెపి భాను ప్రకాష్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలి..
- జనసేన పార్టీ డిమాండ్

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్: గత వారం గా జనసేన పార్టీ శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని టీటీడీని ప్రశ్నిస్తుంటే , తమ మిత్రపక్షం పార్టీ బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి టీటీడీ ఈవో ధర్మ రెడ్డి, చైర్మన్ సుబ్బారెడ్డిలపై ప్రేమ పెంచుకొని శ్రీవాణి ట్రస్టులో ఎటువంటి తప్పు జరగలేదని, అవగాహన లేని వారు మాట్లాడారని, ఇది రాష్ట్ర పాలక వైసీపీని వెనకేసుకొచ్చినట్లు ఉందని హిందూ దేవాలయాలను పరీక్షించాల్సిన బాధ్యత గలిగిన బిజెపి పార్టీలో ఉండి భాను ప్రకాశ్ రెడ్డి అవినీతిని ప్రోత్సహించినట్టు ఉందని.... కావున వెంటనే భాను ను భాజాపా నుండి తొలగించాలని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం మీడియా సమావేశం లో రాజారెడ్డి , రాజేష్ యాదవ్, హేమ కుమార్, రాజేష్ ఆచారి, కొండా రాజమోహన్, గుట్ట నాగరాజు, హేమంత్, వినోద్, ఆదికేశవులు తదితరులతో కలిసి కిరణ్ రాయల్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లో ముగ్గురు పాలక మంత్రులు ఉన్నారన్నారు. వీరికి జరగని దర్శన భాగ్యాలు , భాను ప్రకాష్ రెడ్డికి. టీటీడీ కల్పిస్తున్నదని దీని వెనుక బాగోతం ఏమిటని ప్రశ్నించారు. జనసేన పార్టీ , టిడిపి , కాంగ్రెస్ లు శ్రీవాణి ట్రస్ట్ లో అవకతవకలు జరుగుతున్నాయని బహిరంగంగా టీటీడీని ప్రశ్నిస్తే బిజెపి భాను ప్రకాష్ రెడ్డి వీరికి అవగాహన లేదని మాట్లాడడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులలో వాటా భాను ప్రకాష్ రెడ్డి కేనా లేక బిజెపి అధిష్టా నానికి కూడా ఉందా అని ప్రశ్నించారు. టిటిడి యాజమాన్యం భాను ప్రకాష్ రెడ్డికి శ్రీవాణి ట్రస్ట్ లెక్కలను చూపించారని మీడియాకు తెలపడాన్ని తప్పు పట్టారు.. శ్రీవారి ట్రస్ట్ లెక్కల్ని అడిగిన మాకు వివరణ ఇవ్వ కుండా భాను ప్రకాష్ రెడ్డికి అకౌంట్స్ చూపించడం, ఏమిటని కోస్షన్ చేశారు. టీటీడీలో మంత్రి రోజాకి మించి భాను ప్రకాష్ రెడ్డి వివిపి దర్శనాల స్వామిగా ప్రముఖ పాత్ర పోషిస్తు న్నాడన్నారు. ఈ వ్యాపా రాన్ని కొనసాగించుకోవడానికే టిటిడి ఈవో, చైర్మన్‌ల తరపున ప్రేమ ఒకల్తా పుచ్చుకొని శ్రీవాణి ట్రస్ట్‌ను వెనకేసుకురావడం పట్ల మండి పడ్డారు. ఇలా శ్రీవారి సొమ్మును దుర్వినియోగం చేస్తే వారికి తగిన శాస్తి శ్రీవారే చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రశ్నించిన తమ జనసేనానికి ట్రస్టును వెనకేసుకు వచ్చిన భాను ప్రకాష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి నుండి భాను ప్రకాష్ ను తొలగించాలన్నారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

- జిల్లా సమగ్ర శిక్షా సమన్వయకర్త శ్రీధర్

పాకాల, జూన్ 27,మనం న్యూస్: బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్షా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ కర్త శ్రీధర్ అన్నారు.మంగళవారం యమ్. ఆర్.సి.లో మండల విద్యా శాఖాధికారులు బాబ్జి, లింగయ్య గార్ల అధ్యక్షతన గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ విద్యా సహాయకులు, ఇంజనీరింగ్ ఆసిస్టెంట్స్ మరియు నీఆర్పీ లో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు నిండిన ప్రతి పిల్లవాడు బడిలో చేర్చాలని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి పూర్తి చేసిన వారిని సమీప ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చేరేటట్లు చూడాలని అన్నారు. మరొక సెక్టోరియల్ ఏ.యస్.ఓ. రుక్మంగద మాట్లాడు తూ నాడు నేడు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జగనన్న విద్యా కానుక అందరికి అందాలని పేర్కొన్నారు. యమ్.ఈ .ఓ.బాబ్జి మాట్లాడుతూ పిల్లలకు జె.వి.కె ఇచ్చిన వెంటనే వారి తల్లుల దగ్గర బయో మెట్రిక్ తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి కానుక అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ నాడు నేడు పాఠశాలలు బిల్లుల అప్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థులు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్ర మంలో జిల్లా అధికారులు గోపాల్, ధనంజయ ,సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

పాడె మోసిన వన్యకుల క్షతియ సాధికార సమితి అధ్యక్షుడు జిఎం రాజు

కుప్పం, జూన్ 27, మనం న్యూస్ : గుడుపల్లి మండలం సంభందించి యామగానిపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వన్యకులక్షత్రియ సుందర్ మూర్తి మంగళవారం సర్గస్తులైనారు. వారి దహన సంస్కరణల్లో పాల్గొని పాడి మోసినా రాష్ట్ర వన్యకులక్షత్రియ సాధికార సమితి అధ్యక్షులు జీఎం.రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, జూన్, 27 మనం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఆదోని సబ్ కలెక్టర్ తనిఖీల్లో గుర్తించి కలెక్టర్ దృష్టికి తెచ్చారన్నారు వైద్యులు తప్పనిసరిగా రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు ఆదోని లోనే నివాసం ఉంటున్నారా, లేక బయటి ప్రాంతాల నుండి వస్తున్నారా అని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్న ను కలెక్టర్ ఆరా తీశారు ఆదోనిలోనే నివాసం ఉంటున్నారని ఆయన సమాధానం ఇచ్చారుహాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధులతో ఆదోని ఆస్పత్రి లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గతంలో చెప్పాను కదా, ఇంకా ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు మరమ్మతులు చేయిస్తున్నామని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు ఆసుపత్రి లో టాయ్లెట్స్ నిర్మాణం పై కూడా కలెక్టర్ ఆరా తీశారు పనులు పురోగతి లో ఉన్నాయని సూపరింటెండెంట్ సమాధానం ఇచ్చారు. ఆదోని ఏరియా ఆసుపత్రిపై ఫిర్యాదులు వస్తున్నాయని,ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు మండల స్పెషల్ ఆఫీసర్లు కూడా ఆస్పత్రులను పరిశీలించేలా ఆదేశాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు నిర్దేశించిన సమయంలో తప్పనిసరిగా ఆసుపత్రిలో ఉండి వచ్చిన వారికి సేవలు అందజేయాలని, అలా కాకుండా హాజరు నమోదు చేసి వారి వ్యక్తిగత క్లినిక్ లలో ఉన్నట్లయితే చర్యలు తప్పవన్నారు. ఆదోని ఏరియా ఆసుపత్రి లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎంట్రీ, ఎగ్జిట్ రికార్డ్ అయ్యేలా చూడాలని, ముఖ హాజరు శాతాన్ని కూడా పర్యవేక్షిస్తూ ఉండాలని డిసిహెచ్ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. సిహెచ్సిలకు వచ్చే ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్ శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని సిహెచ్సి వైద్యులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య శ్రీ సేవలు ఎంత మంది వినియోగించుకుంటున్నారు? ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎంత మంది వైద్యం చేయించుకున్నారు అన్న వివరాలను కూడా పరిశీలిస్తామన్నారు. సిహెచ్సి ల్లో డెలివరీల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలన్నారు. ఎంసిహెచ్ ఆదోని కి గర్భవతులకు స్కానింగ్ కోసం ఎక్కువ సమయం ఎందుకు పడుతోందని, ఎంత మంది స్కానింగ్ కు వస్తున్నారని కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. రెండు స్కానింగ్ యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని,దాదాపు 300 మంది వరకు వస్తారని అధికారులు తెలిపారు అందర్నీ ఒకే రోజు కాకుండా నిర్దేశించిన తేదీల్లో రోజుకు కొంత మంది వచ్చేలా ఆశా, ఏఎన్ఎంల ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు అదే విధంగా అక్కడ ఫ్యాన్స్, లైట్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎమ్మిగనూరు, పత్తికొండ,కోడుమూరు, ఓర్వకల్ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది భర్తీ గురించి సంబంధిత అధికారులు ప్రస్తావించారు అందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. ఏఎన్ఎం ఫీడ్ బ్యాక్ శాతాన్ని మెరుగు పరచాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు విధానంలో భాగంగా హైపర్టెన్షన్, డయాబెటిస్ సంబంధించి తక్కువ శాతం వైద్యం అందించిన సి.బెళగల్, కమరచేడు మండల స్థాయి వైద్య సిబ్బంది పురోగతి సాధించాలన్నారు. ఎన్సిడి సర్వేను జూలై ఆఖరి నాటికి పూర్తి చేయాలన్నారు. అవ్వా, తాతల కంటి శస్త్ర చికిత్సలకు సంబంధించి 86శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన వారికి కూడా త్వరితగతిన చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ శ్రీనివాస రావు, డిఐఓ ప్రవీణ్ కుమార్, టీబీ అధికారి ఎల్.భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు, ఆదోని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

బాధితుడు భార్గవ్‌కు పదివేలు ఆర్థికసాయం

- తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుల ముని రెడ్డి

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్ : రోడ్డు యాక్సిడెంట్లో ప్రమాదానికి గురై కుడి చేయి పోగొట్టుకున్న మాధవ నగర్ కు చెందిన బాధితుడు భార్గవ్ కి తోటి ద్విచక్ర వాహన మెకానిక్స్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మొత్తాన్ని వసూలు చేసి తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల ముని రెడ్డికి అందజేశారు. అనంతరం ఆవుల రెడ్డి కమిటీ నేతలు సభ్యులతో కలిసి బాధితుడు భార్గవ్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. త్వరలో యూనియన్ తరపున కూడా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆవుల మునిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో ఏమి చేస్తున్న ప్రతి 2 వీలర్స్ మెకానిక్స్ కుటుంబానికి అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. మెకానిక్ కు చిన్న ప్రమాదం జరిగిన కమిటీ సాయం చేయడంలో ముందుంటుంది అన్నారు. అంతేకాకుండా మార్కెట్లోకి కొత్తగా విడుదలవుతున్న కొత్త రకాల స్కూటర్లు పై అవగాహన కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి టూ వీలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చంద్రగిరి ఇన్చార్జి కుమార్ ,జలంధర్, హరి, మురుగ ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ పర్యటనకు ఎంపీకి వీడ్కోలు

- దేశంలో శాంతి పద్ధతులపై పార్లమెంటులో చర్చించాలని కోరుతూ
- బిషప్స్ కౌన్సిల్ ఏపి బిసి రిజిస్టర్ కార్యవర్గ బోర్డు కమిటీ

మోజెస్ పరమశివం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

తిరుపతి, జూన్ 27, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ ఏ పి బి సి రిజిస్టర్ కార్యవర్గ బోర్డు కమిటీ సభ్యులు విదేశీ పర్యటనకు ఎంపి మద్దిల గురుమూర్తి కి వీడ్కోలు పలుకుతూ దేశంలో శాంతి పద్ధతులపై పార్లమెంటులో చర్చించాలని కోరుతూ పుష్పగుచ్చాన్ని ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో శాంతి నెలకొల్పే దిశగా పార్లమెంటులో చర్చించాలని కోరారు. అనంతరం ఎంపీ విదేశాల కు ప్రయాణమై వెళుతున్న సందర్భాన్ని పురస్కరించు కొని ప్రార్థించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు కోశాధికారి బిషప్ రెబ్బ విక్టర్ పాల్ జాయింట్ సెక్రటరీ బిషప్ సి.హెచ్. మోజెస్ బిషప్స్ కౌన్సిల్ ఈ సి మెంభరస్ నవీన్ కుమార్ బిషప్

భవన నిర్మాణాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, జూన్ 27, మనం న్యూస్ : ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను సెప్టెం బర్ 15 నాటికి పూర్తి చేయాలిని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించినారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ పనులను వారాంతపు లక్ష్యంగా పెట్టుకొని ప్రతివారం పురోగతి చూపిస్తూ సెప్టెంబర్ 15 నాటికి జిల్లాలో ఉన్న 244 సచివాలయ భవనాలను,185 రైతు భరోసా కేంద్రాలను,179 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఖచ్చితముగా 15 నాటికి పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం భవనాల నిర్మాణానికి నిధులను కూడా ఏర్పాటు చేసిందని, బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, కలెక్టర్ ఆదేశించారు, నిర్మాణానికి తగిన సిమెంట్, ఇసుక, స్టీలు సిద్ధంగా ఉందని అన్నారు. ఏవైనా సమస్యలు వస్తే నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్. ఈ.సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ డి ఈ లు. ఎఈ లు, తదితరులు పాల్గొన్నారు.

పీఈటీలకు పిడీలుగా పదోన్నతులు కల్పించండి

- జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం వినతి

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 27, (మనం న్యూస్): 2018 డీఎస్సీలో పి ఈటిలుగా ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులకు ఎస్.ఏ.పి. ఈ (స్కూల్ అసిస్టెంట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్) లుగా పదోన్నతులు కల్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఎంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖ అధికారి రంగా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 జూన్ 16న డీఎస్సీ ద్వారా ఎంపికైన పి. ఈ.టి లు రెండు సంవత్సరాలు పూర్తయిన కారణంగా వారికి పి.డీలుగా పదోన్నతి కల్పించాలని ఆయన కోరారు కార్యక్రమంలో కర్నూలు జిల్లా వ్యాయామ విధ్యా ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు మహిళా ప్రతినిధి రసూల్ బి, శేఖర్ పి.డి మరియు 2018 ృ.ఖి.ఇ వ్యా యామ విద్య ఉపాధ్యాలు శేఖర్ , మనోహర్ రాఘవేంద్ర ఆంజనేయులు రామాంజనేయులు అశోక్ రెడ్డి గంగాధర్ కదిరప్ప నాయక్ పెద్ద మా భాషవీరేష్ పాల్గొన్నారు.

డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

- ప్రెసిడెంట్‌గా డాక్టర్ సుబ్బారావు
- ఎస్ వి వైద్య కళాశాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

తిరుపతి హెల్త్, జూన్ 27, మనం న్యూస్ : మంగళవారం ఎస్ వి వైద్య కళాశాల్లో ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాడా కార్యవర్గం. నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా డాక్టర్ సుబ్బారావు, సెక్రటరీగా డాక్టర్ ఆదినాటిస్, కోశాధికారి డాక్టర్. హరిబాబు,ను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ పార్థసారథి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, నీముతులు అయ్యారు. డాక్టర్ సుబ్బారావు మాట్టడుతూ, ఈ సంఘము డాక్టర్స్ కోసం అహర్నిశలు పని చేస్తుందని అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. చంద్రశేఖరన్, ని కలసి వినతిపత్రం అందిచారు . నూతనంగా ఏర్పడా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్. రామ్మోహన్, డాక్టర్ సాధన , తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

రామసముద్రం, జూన్ 27, మనం న్యూస్: రామసముద్రం మండలపరిధిలోని వ్యాపారస్తుల షాపుల్లో సిసి కెమెరాలు తప్పని సరిగా అమర్చలని అన్నమయ్య జిల్లా విఆర్ సి ఐ షాకీర్ బాబా అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన వ్యాపారస్తుల సమావేశంలో సి ఐ షాకీర్ బాబా మాట్లాడుతూ,ప్రతి షాపులోన సి సి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని,అమర్చిన కెమెరాలను ప్రజల రక్షణ రీత్యా షాపులో మరియు షాపు అవతలి భాగము కనిపించేలా అమర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు, వ్యాపారస్తులు పాల్గున్నారు.

వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం

చంద్రగిరి, జూన్ 27, మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం శ్రీవారి మెట్టు సమీపంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామి వారు మూడు సార్లు బళ్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూ ర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు .ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయలు, టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం తగదు

హోళగుంద, జూన్ 27 , మనం న్యూస్: ఆలూరులో ప్రెస్ మీట్ పెట్టి కొంతమంది వ్యక్తులు తన పై వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు చేయడం తగదని ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూదర్గాకు సంబంధించిన అతిథి గృహాన్ని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి లీజుకు తీసుకున్నానని,విద్యుత్తు,ఫ్యాను,టాయ్లెట్ వంటి వసతులు లేకుండా ఉన్న అతిథి గృహానికి తన సొంత ఖర్చులతో మూడు లక్షల రూపాయల వరకు వెచ్చించి వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వానికి 7 లక్షల రూపాయలు చెల్లించి, కొండప్రాంతాన్ని చదును చేసుకుని దర్గాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 26 బాత్రూమ్ లను దాదాపు 15 లక్షలు వక్ఫ్ బోర్డు నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే తనకు సంబంధించిన తన సొంత స్థలంలో 60 బాత్రూంలను కట్టించామని, నీటి ఎద్దడి లేకుండా తన సొంత పొలంలో నాలుగు బోర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాలు తెలియక వాస్తవాలు తెలుసుకోకుండా తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

మెప్మా బజార్‌ను ప్రారంభించిన పవిత్ర రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 27, మనం న్యూస్: శ్రీకాళహస్తిదేవస్థానం పరిధిలో మెప్మా బజార్ను ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి మంగళవారం ప్రారంభించారు.స్టాల్స్ లో ఏర్పాటుచేసిన వస్తువులను పరిశీలించి కొనుగోలు చేశారు,శ్రీపవిత్ర రెడ్డి తోపాటు మెప్మా బజార్లో పలువురు వస్తువులను కొనుగోలు చేశారు.ఈసందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మహిళకు స్వయం ఉపాధి పథకం తప్పనిసరని 18 సంవత్సారాలపై నుంచి 50 సంవత్సారాల వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు, మహిళలకు, గృహిణులకు స్వయం ఉపాధి ఆదాయ మార్గాలని పెంచుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా ఇంటి వద్దనే ఉండి ఖాళీ సమయాల్లో జ్యూట్ బ్యాగులు,మగ్గం వర్క్, కుట్టు శిక్షణ, సబ్బుల తయారీ తదితర వ స్తువులను తయారీలో శిక్షణ తీసుకుని ఉపాధిపొందాలన్నారు. కార్యక్రమంలో మేప్మ ప్రసాద్, సి.ఓ లు,గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరికలు

కర్నూలు, జూన్ 27 మనం న్యూస్ : కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ సమక్షంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నగరంలోని 48 వ వార్డు పరిధిలోని దౌలత్ నగర్, అమీర్ హైదర్ ఖాన్ నగర్ కు చెందిన బషీర్ అహ్మద్ ఖాన్, షబ్బీర్, షేక్షా, శ్రీను, నాయుడు, వెంకటేశ్వర్లు, శేఖర్, తదితరులు టిడిపిలో చేరారు. టిజి భరత్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నేతలు ఖాజా, అన్వర్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. తాను గెలిస్తే కర్నూలును అభివృద్ధి చేయడంతో పాటు స్థానికంగా పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా పని చేయాలని భరత్ సూచించారు.

శ్రీశైల ఆలయ ట్రస్ట్ బోర్డ్ 16వ సమీక్ష సమావేశం

శ్రీశైలం, జూన్ 27 మనం న్యూస్ : సమావేశంలో 37 అంశాలు ప్రతి పాదించగా 27 అంశాలకు ఆమోదం 4 అంశాలు వాయిదా 6 అంశం తిరస్కరించాం. ఉదయం ప్రతాకాల సేవ, సాయంత్రము ప్రదోష కాల సేవ ఒక టికెట్ 25వేల రూపాయలు భక్తులకు అందుబాటులో ఉంచాం. దేవస్థానంలో 4 కోట్ల 10 లక్షలతో వాటర్ సప్లై కి ఆమోదం తెలిపాం. 300 రూపాయలు టికెట్ కొన్న భక్తులకు ఒక లడ్డు ఉచితంగా ఇస్తాం. 500 రూపాయలు టికెట్ కొన్న భక్తులకు రెండు లడ్డూలు ఉచితంగా ఇస్తాం. శ్రీశైలంలో ప్రవేట్ సత్రాలక ల్యాండ్ చూసేసిన తర్వాత, వేరే ప్రైవేట్ సత్రాలకు ల్యాండ్ ని కేటాయిస్తాం. శ్రీశైలంలో విఐపి కాటేజెస్ కట్టాలని దాతలు ముందుకు వస్తే స్థలాలను కేటాయిస్తామని ఆలయ చైర్మన్, రెడ్డి వారి చక్రపాణి రెడ్డి తెలిపారు.

ఘనంగా కెంపేగౌడ 514వ జయంతి వేడుకలు

- బి.కొత్తకోటలో భారీ బైక్ ర్యాలీ..
- వందలాదిగా తరలివచ్చిన మొరుసు కాపు రెడ్డిలు

మదనపల్లె క్రైమ్, జూన్ 27, మనం న్యూస్ : మొరుసు కాపు రెడ్డిల ఆరాధ్య దైవం కెంపెగౌడ 514వ జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. తంబళ్లపల్లె .నియోజకవర్గానికి చెందిన మొరుసుకాపురెడ్డి (ఒక్కలిగరగౌడ) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గం నలుమూలల నుంచి బి.కొత్తకోట మార్కెట్ యార్డ్ కు వచ్చిన వందలాదిమంది మొరుసుకాపు రెడ్డి సామాజిక వర్గ నేతలు,యువత అందరూ కలిసి పట్టణంలో మోటార్ సైకిళ్లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి విజయవంతం చేశారు.తమ సామాజిక వర్గానికి చెందిన ఆరాధ్య దైవం అయిన కెంపెగౌడ వారసత్వం వర్ధిల్లాలి. మొరుసు కాపురెడ్ల ఐక్యత వర్ధిల్లాలి ...తమ సామాజిక వర్గానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 33 ను మిగతా ప్రాంతాలలో మాదిరి తంబళ్లపల్లి నియోజకవర్గంలో వెంటనే అమలు చేయాలని, తమ పిల్లల భవిష్యత్తు కోసం బీసీ -బి సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేయాలని నినాదాలు చేశారు. స్థానిక జ్యోతి చౌక్ లో కెంపెగౌడ నిలువెత్తు ఫోటోకు పూలమాలవేసి పూజలు నిర్వహించి భీరంగి రోడ్ లో వున్న ఆదామ్ ఫంక్షన్ హాల్ చేరుకొని మొరుసు కాపు పెద్దలచే జ్యోతి ప్రజ్వలన చేశారు. కెంపెగౌడ 514 వ జయంతికి ఏర్పాటుచేసిన భారీ కేకులు కట్ చేసి తమ కులదైవానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మీ స్ఫూర్తితో ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేసి ఆనందోత్సవంగా జన్మదినం జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మొరుసు కాపురెడ్డి (ఒక్కలిగర) గౌడ సామాజిక పెద్దలు యువత వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రసంగించడం జరిగింది. అందులో ముఖ్యంగా ప్రసంగించిన ప్రతి ఒక్కరూ కెంపెగౌడ ధైర్యసాహసాలను, కీర్తి ప్రతిష్టలను, పరిపాలన దక్షతను, దక్షిణ భారతదేశంలో విజయనగర సామ్రాజ్య సామంత రాజుగా పరిపాలకులుగా మంచి పేరు కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్న మన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని కొనియాడారు. అటువంటి మహనీయుల మార్గంలో అందరం పయనించాలని క్రమము తప్పకుండా జయంతి ఉత్సవాలు మన ప్రాంతంలో నిర్వహించుకోవాలని ,మన సామాజిక వర్గం సేవా రంగంలో కూడా ముందుండి ఆదర్శంగా నిలవాలని ,ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిలబడాలని రాజకీయాలకు అతీతంగా సంఘం పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందనీ తెలిపారు. తద్వారా మన ప్రభుత్వం కూడా మన పిల్లలకు, మనకు బీసీ-బిరిజర్వేషన్ సౌకర్యం కూడా కలుగజేసే అవకాశం కూడా ఉంటుందని ఇకనుండి ప్రతి గ్రామంలో నూ మన సామాజిక వర్గం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేసి సంఘటన శక్తిగా ఎదగాలని సూచించారు. ఈ సమావేశానికి విచ్చేసిన పెద్దలు తమ సంఘ అభ్యున్నతి కోసం తమవంతు కూడా తోడ్పాటు అందిస్తామని ఆత్మీయ సమావేశంలో వెల్లడించారు. మొదట ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో, నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని మన పిల్లల భవిష్యత్తు కోసం ఉన్నతమైన విద్య ఉపాధి అవకాశాల కోసం రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సాధించే దిశగా మనము సంఘటితం కావాలని పేర్కొన్నారు. గతంలో మన సంఘ ఐక్యత కోసం పెద్దలందరూ కృషి చేశారనీ వారి కృషి ఫలితమే ఈనాడు 33 వ జీవో వరకు వచ్చిందన్నారు. ఈ జీవో ద్వారా రిజర్వేషన్ పొందాలంటే మనము సంఘటితం అవ్వడం ఏకైక మార్గమని అందుకోసం అందరూ సామాజిక బాధ్యత తీసుకొని మెలగాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త దాసరిపల్లి జయచంద్రా రెడ్డి ,కన్నె మడుగు దేవరింటి రవిశంకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఎం యన్. చంద్ర శేఖర్ రెడ్డి, పి.శ్రీనాథ్ రెడ్డి, మార్కీరి ఆంజనేయ రెడ్డి, దాదం లోకనాథ్ రెడ్డి ,మొరంపల్లి రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పి. మస్తాన్ రెడ్డి,ఎల్ఐసి మద్ది రెడ్డి, ఎల్ఐసి నారాయణరెడ్డి, తరుగు శివారెడ్డి ,ముదివేడు సురేందర్ రెడ్డి, తుమ్మనంగుట్ట ఆనంద్ రెడ్డి, సర్పంచులు గుడిపల్లి రఘునాథ్ రెడ్డి, భీమగాని నాగిరెడ్డి, చిన్న మేకల వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కన్నెమడుగు నరసింహారెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి, జి. రెడ్డెప్ప రెడ్డి ,ఒడిగ ప్రతాపరెడ్డి, శంకర్ రెడ్డి , రవిచంద్రారెడ్డి, సతీష్ రెడ్డి, ఏవి రఘునాథ్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, జయ భారత్ రెడ్డి,మాధవ రెడ్డి, నలంద విద్యాసంస్థల రామచంద్రారెడ్డి, సురపు సురేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మంజునాథ్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి ,చీటీకి శివారెడ్డి ,సీవీ రెడ్డి, శంకర్ రెడ్డి, తరిగోడు భయ్యా రెడ్డి, ముట్ర శ్రీరాములు రెడ్డి, మార్కీరి సురేందర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, కృష్ణారెడ్డి,మాజీ విఆర్వో సిద్ధారెడ్డి, ఎస్ ఎన్ రాజశేఖర్ రెడ్డి ,ఎక్స్ ఎంపీటీసీ శేషారెడ్డి, శెట్టిపల్లి కృష్ణారెడ్డి ,మాధవ రెడ్డి, మంజునాథ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పాలు శ్రీనివాసులు రెడ్డి, స్థానిక యువత నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన ఆత్మీయ బంధువులు అందరూ అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

నక్కలదిన్నె తాండాలో విస్తృత తనిఖీలు

- సారా, ద్విచక్రవాహనాలు స్వాధీనం

మదనపల్లె క్రైమ్, జూన్ 27, మనం న్యూస్: మదనపల్లె పట్టణ శివార్లలోని నక్కలదిన్నె తాండాలో మంగళవారం తెల్లవారుజామున పోలీసులు, ఎస్ఈబీ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండా చుట్టుపక్కల కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటు చేసి ప్రతి ఇంటిలోనూ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 80 లీటర్ల నాటుసారా, 30 లీటర్ల కర్ణాటక మద్యం, 3 లీటర్ల లిక్కర్, నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మదనపల్లె డీఎస్పీ కేశప్ప, రాయచోటి ఏఈఎస్ రవి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సారా, కర్ణాటక మద్యం విక్రయాలు చేయవద్దని చెబుతున్నా చాలా మంది మళ్లీ విక్రయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికేపలుసార్లు తాండాలో తనిఖీలు చేశామని పలువుర్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. అయితే మంగళవారం జరిగిన తనిఖీల్లో పట్టుబడిన సారా, కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్నవారు పరారయ్యార న్నారు. వారి పేర్లు తీసుకున్నామని త్వరలోనే వారందర్ని అరెస్టు చేస్తామన్నారు. ఇప్పటికే రెండు మూడు కేసులు ఉన్న వారిపై పీడీయాక్టులు తెరుస్తున్నామన్నారు. అలాగే జిల్లా బహిష్కరణకు కూడా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. ఇకపై తరచూ తనిఖీలు చేస్తామన్నారు. ఈ దాడుల్లో ట్రైనీ ఏఈఎస్ వినోద్ కుమార్, సీఐలు మహబూబ్ బాషా, మురళీకృష్ణ, ఎస్ఈబీ సీఐ శ్రీహరిరెడ్డి, మదనపల్లె డివి జన్ లోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

రామసముద్రం ,జూన్ 27 మనం న్యూస్: రామసముద్రం మండలం పూలపాడు పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో గల ఆదర్శ పాఠశాల యందు 2023 24 విద్యా సంవత్సరంలో గాను ఆదర్శ పాఠశాల ఖాళీగా ఉన్న 7,8,9 తరగతుల్లో సీట్లకు గాను అర్హులైన విద్యార్థుల నుండి అడ్మిషన్లు కోరడమైనది ప్రిన్సిపల్ ఎం మునుస్వామి నాయక్ తెలిపారు ఆసక్తిగల అభ్యర్థులు 29 జూన్ 2023 వ తేదీ లోపల సమర్పించాలని జూన్ 30వ తేదీన ప్రవేశ పరీక్ష ఆదర్శ పాఠశాలలో నిర్వహి ంచబడుతుందని ఈ ప్రవేశ పరీక్ష ఆంగ్ల మధ్యమంలో నిర్వహిస్తారని ప్రిన్సిపల్ మునుస్వామి

అభివృద్ధి పథకాలు అందించడంలో వైసిపి ప్రభుత్వం ప్రథమ స్థానం

- మంత్రి పెద్దిరెడ్డి

రామకుప్పం, జూన్ 27, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో రెండవ రోజు మంగళవారం పలు గ్రామపంచాయితీల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరామచంద్రారెడ్డితో పాటు జడ్. పి ఛైర్మెన్ శ్రీనివాసులు ఎం. పి రెడ్డెప్ప ఎమ్మెల్సీ భరత్ పల్లెభాట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు పెద్దురు, వీర్నమల,3 తాండాపంచాయితీలు, బళ్ళ, ఉన్సీగానిపల్లి, విజలాపురం, కేంచనబళ్ళ మరియు (గాంధీనగర్ గ్రామం) రామకుప్పం గ్రామపంచాయితీల్లో పల్లె బాట కార్యక్రమంలో పాల్గొని ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడతూ సి.ఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు మునుపు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు దివంగిత నేత వై. ఎస్ రాజశేఖర్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టాడు అదే బాటలో ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిపోస్టులోఇచ్చిన హామీల్లలు నవరత్నాలు పథకాలు ఆసరా పథకాలు అమ్మఒడి రైతు భరోసా వంటి పథకాలు కులం, మతం, లేకుండా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథకాలు అందించడం జరుగుతుందన్నారు దేశంలో ఎక్కడా లేని విదంగా గడపగడపకి మనప్రభుత్వ కార్యక్రమంతో ఆయా నియోజకవర్గంలోని ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు ప్రతి కుటుంబానికి వెళ్లి కష్ట సుఖాలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దన్నారు చంద్రద్రాబాబూనాయుడు కుప్పం నియోజకవర్గంలో 14 సంవ త్సరాలు ముఖ్య మంత్రిగా ఉండి మున్సిపాల్టీ చేయలేదు ఒకప్రాజెక్ట్ కట్టలేదు పాలేరు ప్రాజెక్ట్ కట్టలేకపోయారాన్నారు చంద్రబాబు నాయుడు చెప్పింది చేయలేడు సి. ఎం జగన్మోహన్ రెడ్డి చెప్పినవన్ని చేస్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి తమ ద్వేయంగా గ్రామ సచివాలయాలు వ్యవస్థతో సచివాలయాలు ఉద్యోగులను నియమించి వాలంటీర్లు ద్వారా ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయన్నారు ప్రతి పెదవిద్యార్థి చదవాలన్న ఆశయంతో ప్రతి విద్యార్థికి పుస్తకాలు టై బెల్ట్ షూలు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనపథకం నాడు నేడు పనులు ద్వారా ఆదు నీకరణతో పాటశాల భవనాలు గ్రామ సచివాలయాలు భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు కుప్పం నియోజకవర్గం వర్గం వై. సి.పి అభ్యర్థిగా కె. ఆర్. జె భరత్ ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరా రు బాబు చెప్పింది చేయలేదు జగన్ చేస్తున్నారన్నారు ఎం.పి.పి సుబ్రహ్మణ్యం జడ్. పి.టి.సి నితిన్ సర్పంచి బి. వి మురళి మాట్లాడతూ మండలానికి చేయవలసిన అభివృద్ధిపై పెద్దిరెడ్డిదృష్టికి తీసుకోచ్చారు ఈ కార్యక్రమంలో మండల వై. సి పి అధ్యక్షుడు బాబురెడ్డి జడ్. పి. టి. సి నితిన్ ఎం. పి. పి సుబ్రహ్మణ్యం కొకన్వీనర్ చంద్రారెడ్డి కో అప్షన్ బర్కత్తుల్లా, విండో ఛైర్మెన్ వేణుగోపాల్ సర్పంచ్ మురళి కుప్పం రెస్కో ఛైర్మెన్ సంధిల్ ఏ. ఎం. సి ఛైర్మెన్ విద్యాసాగర్ కుప్పం మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ సుదీర్ శాంతిపురం ఎం. పి. పి కోదండరెడ్డి మాజీ ఎం. పి. పి. జయప్ప స్థానిక సర్పంచులు మల్లికగోవిందప్ప, సుబ్రహ్మణ్యం, విజయ్ థామస్, సంబంధిత ఎం.పి.టి సి లు తజ్జుముల్ కుద్దుస్ నేతలు బోరు చంగారెడ్డి,సుగుణప్ప, యస్వంత్,అప్పి, నారాయణస్వామీ, అబ్దుల్ సాబ్ , రమణ రామాంజి, వై. సి. పి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రైతు సమస్యలపై ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

- టమోటా మార్కెట్ చైయిర్ పర్సన్ తట్టి శారద శ్రీనివాసులు రెడ్డి
- జాక్‌పాట్ విధానం పూర్తిగా రద్దు
- రైతులకు సమస్యలు వస్తే పిర్యాదు చేస్తే పరిష్కరిస్తాం

మదనపల్లి క్రైమ్, జూన్ 27, మనం న్యూస్ : టమోటా రైతులకు మేలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటామని టమోటా మార్కెట్ డైరెక్టర్ తట్టి శారద శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. రైతుల పిర్యాదు నేపథ్యంలో సుదీర్ఘ కాలంగా టమోటా మార్కెట్‌లో నెలకొన్న జాక్పాట్ విధానంపై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆదేశాల మేరకు మార్కెట్ కు వచ్చే టమోటా రైతులు నష్టపోకుండా వుండేందుకు 10 శాతం కమీషన్ స్థానంలో 4 శాతం, జాక్పాట్ విధానం పూర్తిగా రద్దు చేయడానికి ఆదేశాల జారీ చేయడం జరిగిందని వివరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు. రైతుల సమస్యలపై మార్కెట్ యార్డ్ నందు పిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రతిరోజు మార్కెట్ నందు మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్ బాషా, ఎంపి మిధున్ రెడ్డి చోరవతో త్వరలోనే మార్కెట్ యార్డ్ నందు రైతులకు తగినన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సంక్షేమానికి సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన పథకాల బాటలో తాము కూడా నడుస్తామని వెల్లడించారు.

30న జరిగే విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి

- కరపత్రాలు ఆవిష్కరణ

బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 27, మనం న్యూస్: మండలంలోని స్థానిక తెలుగు గంగ ఆవరణలో మంగళవారం ఉదయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజలపై విధిస్తున్న విద్యుత్ చార్జీల ధారాలకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన విజయవాడలో జరగబోవు ధర్నాలు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంగంకార్యదర్శి బాల గురవయ్య ఈనెల 30వ తేదీ విజయవాడలో జరగబోవు ధర్నాలు అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో రమణయ్య బాల గురవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ చార్జీలు భారాలు మోపుతున్నదని ఈ బాలలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 2014 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు వినియోగించిన విద్యుత్ మీద సుంకాల పేరుతో సర్చార్జీలు పేరుతో ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో వివిధ రకాలుగా మోసం చేస్తే ప్రజలపై భారాలు వేస్తూ నెలల బిల్లులు పెంచుకుంటూ ప్రజల వద్ద దోపిడీ చేస్తున్నారని విమర్శించారు ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరూ కలిసి విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకించాలని కరపత్రాలతో పిలుపుని చ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన సురేష్ బాబు

కుప్పం, జూన్ 27, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి డాక్టర్ సురేష్ బాబుగూడూరు నియోజకవర్గంలో నారా లోకేష్ గారి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. డా.కంచర్ల శ్రీకాంత్, డా.సురేష్ బాబు , త్రిలోక్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూక్ష్మం తెలిస్తే 'సిరి' కల్చరే...!!

కురబలకోట, జూన్ 27, మనం న్యూస్ : పెద్దగా కష్టం ఖర్చు లేకుండా సూక్ష్మంలో మోక్షంలా సిరికల్చర్ సాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని మదనపల్లె సిరికల్చర్ ఏడీ పి. రామ్ మోహన్ అన్నారు. పిచ్చలవాండ్లపల్లెలో మంగళవారం పటు పురుగుల పెంపకం, మల్బరీ తోటల నిర్వహణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక పద్ధతుల వినియోగం వల్ల నాణ్యమైన మల్బరీ ఆకు దిగుబడి. నీటి ఆదా, ఎరువుల వాడకం తగ్గించు కోవచ్చన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల నేల పాఠాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు. జాగ్రత్త, పరిశీలన అవసరమన్నారు. భిన్న వాతావరణ పరిస్థితుల్లో కూడా వివిధ రకాల నేలల్లో కూడా సాగు. చేయవచ్చన్నారు. రేరింగ్ డు, వరండా, యంత్ర పరికరాలు, పనిముట్లు. స్క్రీన్ సెకన్ ఇతోధికంగా వివిధ సచి డీల నిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నోటీష్ రమణ. దీవిసే సుహాలే అహ్మద్ పాలు రైతులు గోపాలకు వారెది, వసంత రెడ్డి.ఆర్ సి ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కోటాను పోలీస్ కస్టడీకి తరలింపు

శ్రీకాళహస్తి, జూన్ 27, మనం న్యూస్: జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ కోటా వినుత భర్త కోటా చంద్రబాబు ను మంగళవారం పోలీస్ కస్టడికి తరలించారు.శ్రీకాళహస్తి సబ్ జైలు లో అయన 12 రోజులుగా రిమాండ్‌లో ఉన్నారు. కాగా అయనను ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వినుతతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు సబ్ జైలునుంచు ఏర్పేడు పోలీస్ స్టేషన్ వరకు వెంబడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధిపై తల్లిదండ్రుల కమిటీ సమావేశం

రామసముద్రం, జూన్ 27, మనం న్యూస్: మండలంలో ప్రభుత్వ పాటశాల అభివృద్ధి పై తల్లి తండ్రులు సమావేశం. ఈ సమావేశంలో భాగంగా రామసముద్రం దిగువపేటలో ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత ఆధ్వర్యంలో తల్లిదం డ్రుల కమిటీ సమావేశం మంగళవారం పాఠశాలలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి హేమలత హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉజ్వాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం గత 4 సంవత్సరాల నుండి విద్యారంగంలో తీసుకువచ్చిన పథకాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు.మన పాఠశాల కోసం మన పిల్లల కోసం ప్రభుత్వం మన బడి నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, జగనన్న ఆణిముత్యాలు, ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఈ విధంగా అనేక విద్యా రంగంలో పెను మార్పులు తీసుకొచ్చింది ప్రభుత్వమని తెలిపారు. కనుక విద్యార్థులు పాఠశాలకు సకాలంలో వచ్చి బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుని తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

- సామాన్యుడు జీవనం సాగేదెలా
- కేజీ టమాట 100, మిర్చి 180
- కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వ్యాపారులు

మణుగూరు, జూన్ 27 (మనం న్యూస్) : కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదుఅన్న పాట చందంగా మార్కెట్‌లో కూరగాలయ ధరలు ఆకాశ్నంటాయి. వంద రూపాయలకు కిలో సరుకులు కూడా రావడం లేదు. రోజు రోజుకూ ధరలు మండిపోతున్నా యి. పినపాక నియోజకవర్గ మారుమూల ప్రాంతం చుట్టూ ప్రక్కల ఉన్న ప్రజలు నిత్యవసరాలలో ఒకటైన కూరగాయలు కొనాలంటే భయపడుతున్నారు. సామాన్యుడు కూరగాయలు కొనడానికి దుకాణానికి వెళ్తే కేజీ టమాట 100, మిర్చి 180 చెరువులో ఉండటంతో ప్రజలు కూరగాయలు కొనాలంటే బెంబేలెత్తుతున్నారు. ఇదేవిధంగా కూరగాయలు పెరుగుతూ ఉంటే సామాన్యుడు జీవితం గడిచేది ఎలా అని వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశనంటుతున్నాయి. కూరగాయలు పండించిన రైతుకు మాత్రం ఏం లాభం లేదు. ప్రయాణ ఖర్చులు భారం అధికం అవు తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు అన్నింటిపై పడుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. కూరగాయలు, పప్పులు, నూనెలు ఇలా ప్రతి ఒక్కదాని ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాలకు పోషణ ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి. రోజు కూలీ నాలి చేసికొని బతికే కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. నలుదిక్కులా నాలుగు రేట్లు ఉన్నాయి. ఎక్కడి ప్రాంతాన్ని బట్టి అక్కడ కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దీనికి అంత కారణం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అన్ని రకాల వాటిపై ప్రభావం పడింది. చికెన్ కిలో రూ.280 నుంచి రూ.300 అమ్ముతున్నారు. మటన్ కిలో రూ.750 నుంచి రూ.800 వరకు విక్రయిస్తున్నారు. మరో వైపు వంట నూనెల ధరలు ఏమాత్రం తగ్గడం లేదు. ఒక్కో ప్యాకెట్‌పై సరాసరిగా రూ.80 నుంచి 100 వరకు పెరిగాయి. సన్‌ఫ్లయిర్ ఆయిల్ లీటరు రూ.192 నుంచి రూ.200 వరకు చెల్లించాల్సి వస్తుంది. పామాయిల్ లీటరు రూ.156 నుంచి రూ.165 వరకు ఉంది. పల్లీ నూనె గతంలో లీటరు వందలోపు ఉండగా ప్రస్తుతం రూ.185 దాటింది. పాత స్టాక్ను సైతం కొత్త ధరల ప్రకారం అమ్ముతున్నారు. ఇక కంది పప్పు కిలో రూ.106, పెసర పప్పు కిలో రూ.105, శనగ పప్పు కిలో రూ.70, మినప పప్పు కిలో రూ. 106 ధరలున్నాయి. నూనెలను కొన్ని ప్రాంతాల్లో కృత్రిమ కొరతను సృష్టి స్తున్నారని పలు పట్టణాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వ్యాపారుల కృత్రిమ కొరత

కృత్రిమ కొరతను సృష్టించి అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేద ప్రజలు విలవిల లాడుతున్నారు. చాలీచాలని జీతాలతో గడుపుతున్న కుటుంబాలపై భారం పడుతున్నది. నెలకు సరిపడా ఇంటి సరుకులు ఇతరత్రా ఖర్చులకే తమ జీతాలు సరిపోతున్నాయని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుడికి తెలియకుండానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద చమురు ఉత్పత్తిదారుగా ఉన్న రష్యాపై ఐరోపా దేశాలు తీవ్ర స్థాయిలో ఆంక్షలు విధించడంతో చమురు ధరలు పెరిగి పలు దేశాలపై ప్రభావం పడింది. ఇదే అదనుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటు పోతునే ఉన్నది. వెంటనే ధరలన్నింటినీ తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ సిబ్బందిని బిఎల్వో విధుల నుంచి మినహాయించాలి

- బిఎల్వో విధుల బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య
- ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనం ప్రతినిధి) : అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో విధుల నుంచి మినహాయించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. బిఎల్వో విధుల నుంచి అంగన్వాడీ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని, ఈ విధులకు సంబందించి బకాయి అలవెన్సులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంద అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి జమలయ్య మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందిని బిఎల్వో విధులకు నియమిస్తూ పనిభారం మోపుతున్నారన్నారు. అదనపు విధులతో అంగ న్వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోందని, కేంద్రాల ఏర్పా టు లక్ష్యం నిరుగారిపోతోందని అన్నారు. టీచర్లకు బిఎల్వో విధులు కేటా యించి ఐదేళ్ళపాటు ఊడిగం చేయించుకొని కేవలం 2021కి సంబందించి రూ.4 వేల 5 వందలు చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాలకు సంబందించి బిఎల్వో వేతనాలు విడుదల శ్రమను దోచుకున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో బిఎల్వో విధులు నిర్వహిస్తున్న టీచర్లకు ఏడాదికి రూ.6 వేల గౌరవ వేతనం, ఇంటింటి సర్వేకు రూ.వెయ్యి, టీఏ-డీఏ బిల్లులతోపాటు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేసినందుకు రూ.1,150లు చెల్లించాలని నిబందన ఉన్నప్పటికి చెల్లించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. బిఎల్వీలకు సంబందించి గరుడ యాప్ వినియోగానికి స్మార్ట్ఫోన్, సిమ్, నెట్ ఛార్జీలు అతీతగతి లేకుండా పోయాయన్నారు. తక్షమే బిఎల్వోకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, బిల్లులు విడుదల చేయాలని, అదేవిదంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఆటంకంగా మారిన బిఎల్వో విదుల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోషియేషన్ జిల్లా నాయకులు గోనె మణి, రూపా, ప్రమీల, సరోజ, ప్రతిభ, భాగ్య, మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ యూత్ అన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనండి

- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- 16 నుండి 35 సంవత్సరాల వారంతా అర్హులే

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా నెల జూలై 2వ తేదీ నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం యువతీ, యువకులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. మంగళవారం ఉమెన్స్ కాలేజీ, ప్రియదర్శిని కళాశాలలోని విద్యార్థులను కలుసుకుని రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించిన వివరాలను తెలియజేయడంతోపాటు, దగ్గరుండి విద్యార్థులతో ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, స్థానిక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారిగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలు జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆన్లైన్లో కొనసాగుతుందని తెలిపారు.జనరల్ నాలెడ్జు మెరుగపరుచుకునే లా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలోచింపచేయడం, భారతచరిత్ర, తెలంగాణ చరిత, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించడం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లెపల్లి రాజు,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్,లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీవం కోల్పోతున్న గోదావరి

- విషం కక్కుతున్న ఐటిసి కాగితపు పరిశ్రమ

బూర్గంపహాడ్, జూన్ 27(మనం న్యూస్): ఎందరో దాహార్తిని తీరుస్తున్న జీవనది గోదావరిలో సారపాక పేపర్ బోర్డ్ కర్మాగారం నుండి వెలువడే విషపదార్థాలు కలుస్తున్నాయి. శుద్ధి చేసి విడుదల చేయాల్సిన వ్యర్థ జనాలను శుద్ధి చేయకుండానే గోదావరిలోకి పంపడంతో నీరు విషయంగా మారుతుందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి పున్నం చంద్ ఆరోపించారు. ఐటీసీ పేపర్ తయారీకి 40 రకాల రసాయనాలు ఉపయోగిస్తున్నారని నిత్యం 68000 లీటర్ల వ్యర్థ జలాలను ఐటిసి నుండి విడుదల అవుతున్నాయని అని తెలిపారు. రోజుకి కేవలం పదివేల లీటర్ల వ్యర్థ జలాలను మాత్రమే శుద్ధి చేస్తున్నారని తెలిపారు. మిగిలిన 58000 లీటర్ల విషపూరిత జలాలను వివిధ కాలువల ద్వారా గోదావరి నదిలో కలిపేస్తున్నారని పర్యావరణ ప్రేమికులు డి పున్నంచంద్ ఆరోపించారు. సారపాక, భద్రాచలం, బూర్గంపహాడ్, నాగినేని ప్రోలు ప్రజలు పూర్తిగా గోదావరి జలాలపై ఆధారపడి జీవిస్తున్నారు. అంతే కాకుండా గోదావరి నదికి దిగువ ప్రాంతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి చెంది నపలు గ్రామాలకు గోదావరి నీరే త్రాగునీరు అని అన్నారు. సారపాక కేంద్రంగా గల ఐటిసి కాగితపు పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థ జలాలు గోదావరి నీటిలో కలుస్తుండడంతో ఆ నీటిని త్రాగిన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారు కాలుష్య నియత్రణ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. దీంతో ఈ ప్రాంతంలో పండే పంటలు పశువులు ఇచ్చే పాలు త్రాగే నీరు విషయం గా మారుతుంది దీనికి తోడు వాయు కాలుష్యం మరోవైపు భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు భద్రాచలం సారపాక నాగినేని ప్రోలు బూర్గంపహాడ్ ప్రాంతంలో నివసించే ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధుల బారి న పడటమే దీనికి తార్కాణం. ఐటీసీ నుండి ప్రత్యేక పైపులైను ద్వారా శుద్ధి చేయని జలాలను పంట పొలాల గుండా గోదావరి నదిలో కలిపే యడం కళ్ళకు కట్టినట్టు కనబడుతున్న అధికా రులు స్పందించరు కార్పొరేట్ కంపెనీలకు దాసోహం అయి కాలుష్య నియంత్రణ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం అధి కారులు పని చేస్తున్నారని సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయ కులు డి పున్నంచంద్ ఆరోపించారు.

జిఎం ఆఫీస్ ఆవరణలో స్వచ్ఛత పక్వాడ

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనం ప్రతినిధి): సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోఈనెల 16 నుండి జూన్ 30 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా, వివిధ స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమములు నిర్వహిస్తు న్నారు. మంగళవారం ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బి రవీందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలోని పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎస్ ఓ టి జి ఎం జీవి కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు డీజీఎం (ఫైనాన్స్) టి రాజశేఖర్, డీజీఎం (ఐ ఈ డి) ఎన్.మోహన్, డీజీఎం (సర్వే) సదానందం, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి మాధవ్, ఐటీ మేనేజర్ శేషశ్రీ మరియు పర్సన్ డిపార్ట్మెంట్ సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి సుధాకర్ మరియు సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు ఇతర జిఎం ఆఫీస్ మహిళా సిబ్బంది, సిబ్బంది మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

క్విజ్ కాంపిటేషన్‌లో యువత పాల్గొనాలి

- టిపిసిసి సభ్యురాలు సన్నం నాగమణి

దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్): రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్‌పై మండలంలోని గండుగులపల్లి గ్రామంలో టిపిసిసి సభ్యురాలు, జెడ్పీటిసి సున్నం నాగమణి అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఎనుగులు అర్జున్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం సం దర్భంగా సున్నం నాగమణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యూ త్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్‌లో యువత అంతా పోటీలో పా ల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే 2 లక్షలు రైతుల రుణమా ఫీ, 5 లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ బండ, గిరిజన పోడు భూములకు హక్కు పత్రాలు, ధరణి పోర్టల్ రద్దు, నెలకు 4 వేలు నిరుద్యోగ భృ తి చె ల్లింపు, మొదటి ఏడాది 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతకి ఎల క్ట్రికల్ స్కూటర్, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వ ర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు వ ర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూకల కుంట్ల నాగబాబు, మండల ఓబీసీ అధ్య క్షుడు వెలివేలి శీను, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎస్కే సుకుర్, చిలకా శీను,చింతకాయల వెంకట్, వేల్పుల శీను, ఇంటికా బాబురావు, కుంట రాజశేఖర్, ఊకే అశోక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన తాటి

దమ్మపేట, జూన్ 27(మనం న్యూస్) : దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో పాయం సూరిబాబు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో వారిని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి 10 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోయం నారాయణ, వాడే తిరుపతి రావు ,చాప చల్మారావు, ఊకె బుల్లిబాబు , ఊకె రామచంద్రం పానుగంటి రాంబాబు , మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం 600 పెంచాలి

దమ్మపేట, జూన్ 27 (మనం న్యూస్) : వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనం 600 రూపాయలు పెంచాలనీ, 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి ప దివేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని ఇండ్ల స్థలాలు కేటాయిం చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల కుటుంబాల కు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమ ర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దమ్మపేట మండల కేం ద్రంలో వ్యవసాయ కార్మికులతో సదస్సు ప్రదర్శన నిర్వహించి అనం తరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిప త్రం అందచేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూవ్య వసా య రంగంలో యాంత్రికరణ పెరగటంతో వ్యవసాయ కార్మికుల ఉపా.ది రోజురోజుకు తగ్గి పోతుందన్నారు. సంవత్సరంలో ఆరు నెలల పనులు ఉండటం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం లో పెట్టుబడి దారి కార్పొరేట్ల అనుకూల విధానాల వలన కంపెనీలకు లాభాలు రైతులకు వ్యవసాయ కార్మికులకు కష్టాలు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు లేవన్నారు. కనీసం కూలీ 600 ఉండాలని, కూలీలకు సమగ్ర చట్టం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ డివిజన్ అధ్య క్షుడు మండల కార్యదర్శి బండి ఆదినారాయణ, వడివి శ్రీను, వెంక టేష్, నారాయణ, గంగరాజు, చెన్నమ్మ, ఏదమ్మ, యశోద, బాలాజీ, శ్రీను, ఇంటికి సురేష్ ఇంటికి శ్రీను తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు ఉపరితల గనిలో స్వచ్ఛత పక్వాడా

మణుగూరు, జూన్ 27 (మనం న్యూస్) : సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియాలో ఈ నెల 16 వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహించబడే స్వచ్ఛత పక్షోత్సవాలు కార్యక్రమం మంగళవారం మణుగూరు ఉపరితల గని పరిసర ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఓపెన్ కాస్ట్ నందు పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు కలిసి ఓల్ విపిఆర్ క్యాంప్ చుట్టూ ఉన్న కలుపు మొక్కలను, చెత్త చదారాన్ని తొలగించి శుభ్రపరిచినట్లు అధికార ప్రతినిధి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాస చారి, మేనేజర్ ఎంఎన్జిఓసి రాజేశ్వర రావు, సేఫ్టీ అధికారి భాస్కర్, ఎంఎన్జిఓసీ పర్యావరణ అధికారి కిషన్ రామ్, ఏరియా పర్యావరణ అధికారి జే శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి పిబి అవినాష్ మరియు ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల, ఆఫ్ లోడింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మనం ప్రతినిధి) : కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ అధ్యక్షునిగా శనగ లక్ష్మణ్ ని నియమిస్తూ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవి నియామక పత్రాన్ని లక్ష్మణ్ కి అందించారు. ఈ సందర్భంగా శనగ లక్ష్మణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం తాను అనునిత్యం ప్రతి ఒక్క కార్యక్రమములో పాల్గొంటూ ముందుకు వెళుతున్నానని, తన యొక్క కష్టాన్ని గుర్తించి తనకు చుంచుపల్లి మండలం యస్సీ సెల్ అధ్యక్షులు బాధ్యతలు ఇచ్చినందున, పార్టీ పట్ల తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, పార్టీ కోసం అను నిత్యం శ్రమించి ముందుకు తీసుకొని వెళతానని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చే వరకు శ్రమిస్తానని, నా మీద నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన భద్రాద్రి జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికి, తనకు పదవి రావడానికి కృషి చేసిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి కి, మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్‌కి, డిసిసి అధ్యక్షులు పొడెం విరయ్యకి టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకి మరియు స్టేట్ ప్రసిడెంట్ నగరికరి ప్రితంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు. అనంతరం జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదట జిల్లాకి విచ్చేసిన రవిని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బోమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అం తోటి పాల్, ఎల్డీఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన

ఖమ్మం, జూన్ 27(మనం న్యూస్)ః పెన్షనర్ల జేఏసి ఆధ్వర్యంలో ఖమ్మం నూతన కలెక్టరేట్ ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ జేఏసి నేతలు పరిశ పుల్లయ్య. కళ్యాణం నాగేశ్వరరావు, ఎస్. రంగారావు, సత్యనారాయణ, జే. వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మంలో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కో ఆర్డినేటర్ టి. పురుషోత్తం పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఈ హెచ్ఎస్ వర్తింపజేయాలని, ఈహెచ్ఎస్ స్కీంను యూనివర్సిటీ, రిటైర్డ్ కళాశాలల అధ్యాపకులు, జిహెచ్ఎంసి, ఎయిడెడ్, మార్కెటింగ్ శాఖ పెన్షనర్లకు వర్తింపజేయాలన్నారు. 2022 జూలై ఒకటి నుంచి 2023 జనవరి ఒకటి నుంచి రావాల్సిన డిఆర్ను మంజూరు చేయాలన్నారు. రెండవ పిఆర్సిని నియమించి ఐఆర్ను ప్రకటించా లన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిసిని పునరుద్ధరిం పజేయాలని డిమాండ్ చేశారు.రూ. 398ల స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరీతో పాటు పెన్షన్‌ను వర్తింపజేయాలన్నారు. పెన్షనర్లందరికీ తెలంగాణ ఇన్సెంటివ్‌ను వర్తింపజేయాలన్నారు. పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీ 12 ఏళ్లకు కుదించాలని తెలిపారు. ప్రతినెల మొదటి తేదీన పెన్షన్‌ను చెల్లించాలని తెలిపారు. 20 ఏళ్ల సర్వీసుకు పూర్తి పెన్షన్ను చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసనకి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

2011 వరల్డ్ కప్‌లో కిచిడీని నమ్ముకున్న ధోనీ..

కారణం ఏంటో? చెప్పిన సెహ్వాగ్

భారత గడ్డపై జరుగనున్న వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ ఈరోజు వచ్చేసింది. ముంబై వేదికగా ఐసీసీ, బీసీసీఐ వరల్డ్ కప్ తేదీలను ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ లెజెండరీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌తో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 2011లో భారత జట్టు వరల్డ్ కప్ గెలవడం వెనక ఉన్న కిచిడీ స్టోరీని వీరూ వెల్లడించాడు.

అప్పటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ టోర్నీ ఆసాంతం కిచిడీ మాత్రమే తిన్నాడని అతను చెప్పాడు. 'ఒక్కొక్కరు ఒక్కో విషయాన్ని బలంగా నమ్ముతారు. అదే విషయాన్ని పక్కాగా అనుసరిస్తారు కూడా. అందరిలానే ధోనీకి ఒక నమ్మకం ఉంది. అదేంటంటే..? కిచిడీ. అవును.. అతను వరల్ కప్ టోర్నీ మొత్తం అదే ఆహారం తిన్నాడు' అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. ఇదే విషయాన్ని అతను ధోనీని అడిగాడట.

2011 వరల్ కప్ ఫైనల్లో సిక్స్ కొట్టి భారత్‌ను గెలిపించిన ధోనీ

దానికి మిస్టర్ కూల్ కెప్టెన్ 'నేను పరుగులు సాధించకున్నా కూడా ఈ కిచిడీ నమ్మకం పనిచేస్తోంది. మనం మ్యాచ్లు గెలుస్తున్నాం' అని నవ్వుతూ బదులిచ్చాడని సెహ్వాగ్ తెలిపాడు. ఈ విధ్వంసక ఓపెనర్ 2011 వరల్ కప్‌లో 380 రన్స్ కొట్టాడు. అయితే.. కీలమైన ఫైనల్ పోరులో డకౌట్గా వెనుదిరిగాడు.

ధోనీ ధనాధన్ ఆట

వరల్ కప్ ఫైనల్లో(2011) భారత జట్టు శ్రీలంకతో తలపడింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఎంఎస్ ధోనీ సంచలన బ్యాటింగ్‌తో భారత జట్టుకు వరల్డ్ కప్ అందించాడు. బ్యాటింగ్ ఆర్డర్లో యువరాజ్ సింగ్ కంటే ముందొచ్చిన మహీ ధనాధన్ ఆటతో మ్యాచ్ను మలుపు తిప్పాడు. గౌతం గంభీర్(97)తో కలిసి టీమిండియాను విజయం వైపు నడిపించాడు. తనదైన స్టయిల్లో హెలికాప్టర్ షాట్తో సిక్స్ బాది మ్యాచును ముగించాడు. దాంతో, భారత డగౌట్ సహా కోట్లాది మంది భారతీయులు సంబురాల్లో మునిగి తేలారు. అప్పటి వరకు ఆడిన 8 మ్యాచుల్లో 150 పరుగులే చేసిన ధోనీ ఫైనల్లో చెలరేగడం విశేషం. ఈ ఏడాది సొంత గడ్డపై మళ్లీ వరల్ కప్ జరగబోతోంది. దాంతో, టీమిండియా మూడోసారి ట్రోఫీని ముద్దాడాలని అభిమానులు ఆశిస్తున్నారు. వరల్డ్ కప్ టోర్నమెంట్ అక్టోబర్ 5న ప్రారంభమై నవంబర్ 19న ముగియనుంది.

ఎదురులేని శ్రీలంక.. స్కాట్‌లాండ్‌పై 82 పరుగులతో విజయం

మాజీ చాంపియన్ శ్రీలంకవరల్డ్ కప్ క్వాలిఫైయర్స్‌లో అదరగొడుతోంది. ఆల్రౌండ్ షోతో దుమ్ము రేపుతున్న లంక వరుసగా నాలుగో విజయం సాధించింది. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఈ రోజు స్కాట్లాండ్‌ను 82 పరుగుల తేడాతో చిత్తు చేసింది. దాంతో, 8 పాయింట్లతో గ్రూప్ 'బి'లో అగ్రస్థానంలో నిలిచింది. అద్భుతంగా రాణించిన మహీశ ధీక్షణ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

మొదట బ్యాటింగ్ చేసిన లంకకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ కరుణరత్నే(7) ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కుశాల్ మెండిస్(1) నిరాశపరిచాడు. కష్టాల్లో పడ్డ లంకను మరో ఓపెనర్ ప్రథుమ్ నిస్సంక(75), చరిత అసలంక(63) అర్ధ శతకాలతో ఆదుకున్నారు. ఆఖర్లో ధీక్షణ(16 నాటౌట్) ధనాధన్ ఆడడంతో 245 పరుగులు చేసింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్కాట్లాండ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్కు క్యూ కట్టారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా క్రిస్ గ్రేవ్స్(56) ఒంటరి పోరాటం చేశాడు. అయితే.. ధీక్షణ 3 వికెట్లు తీయడంతో స్కాట్లాండ్ 163 పరుగులకే పరిమితమైంది.

పసికూనలతో పోటీ

భారత గడ్డపై జరుగనున్న వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ ఈరోజు వచ్చేసింది. ముంబై వేదికగా ఐసీసీ, బీసీసీఐ వరల్ కప్ తేదీలను ప్రకటించాయి. ఈ మెగా టోర్నమెంట్ అక్టోబర్ 5న ప్రారంభమై నవంబర్ 19న ముగియనుంది. ఈసారి ఫైనల్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్ మ్యాచ్‌లకు కూడా ఐసీసీ రిజర్వ్ డేను కేటాయించింది. 1996లో వరల్ చాంపియన్ అయిన లంక ఈసారి క్వాలిఫైయర్స్ కోసం పసికూనలతో పోటీ పడుతోంది. వరుసగా 4 విజయాలతో సూపర్ సిక్స్కు అర్హత సాధించింది. తర్వాతి రౌండ్లో గెలిచి ఫైనల్ చేరుతుంది. అదే జరిగితే లంక వరల్ కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది.

నేడే యాషెస్ రెండో టెస్టు.. యువ ఫాస్ట్

బౌలర్‌ను తీసుకున్న ఇంగ్లండ్

లార్డ్స్ స్టేడియం వేదికగా యాషెస్ రెండో టెస్టు నేడు ప్రారంభం కానుంది. ఈ టెస్టులో విజయంపై కన్నేసిన ఇంగ్లండ్ మంగళవారం తుది జట్టును ప్రకటించింది. తొలి టెస్టులో గాయపడిన మోయిన్ అలీ ఇంకా కోలుకోలేదు. దాంతో, అతడి స్థానంలో 25 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌ను తుది జట్టులోకి తీసుకుంది. ఐర్లాండ్తో జరిగిన ఏకైక టెస్టులో టంగ్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్లోనే 5 వికెట్లతో సత్తా చాటాడు.

మొదట రెహాన్ అహ్మద్‌ను తీసుకుంటారనే వార్తలు వినిపించాయి. అయితే.. కోచ్ మెక్కల్లం, కెప్టెన్ బెన్ స్టోక్స్ మాత్రం టంగ్ వైపే మొగ్గు చూపారు. సిరీస్ సమం చేయాలంటే గెలవక తప్పని మ్యాచ్లో ఒత్తిడి అంతా ఇంగ్లండ్ పైనే ఉండనుంది. రెండో టెస్టులో ఇంగ్లండ్ పూర్తిగా పేసర్లతోనే బరిలోకి దిగనుంది.

ఇంగ్లండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జానీ బెయిర్స్టో(వికెట్ కీపర్), స్టువార్ట్ బ్రాడ్, ఓలీ రాబిన్సన్, జోష్ టంగ్, జేమ్స్ అండర్సన్.

కమిన్స్ అసమాన పోరాటంతో..

ఎడ్జ్‌బాస్టన్లో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ అనూహ్యంగా ఓటమి పాలైంది. తొలి రోజే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన స్టోక్సుకు పర్యాటక జట్టు గట్టి షాక్ ఇచ్చింది.

మనం సినిమా
manamcinema

భగవంత్ కేసరిలో యూపీ భామ..

క్రేజీ టాక్‌లో నిజమెంత..?

టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న తాజా చిత్రం భగవంత్ కేసరి . ఎన్బీకే 108గా వస్తున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. ఫ్యాన్స్ లో జోష్ నింపుతున్నాయి. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. పెళ్లి సందడి ఫేం శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది.

తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. అనిల్ రావిపూడి టీం ఈ మూవీలో కీలక పాత్ర కోసం యూపీ భామ పల్లక్ లల్వానిని తీసుకోనుందట. ఇదే విషయమై సంప్రదించగా.. పల్లక్ లల్వాని కూడా కీ రోల్లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఇన్సైడ్ టాక్. పల్లక్ లల్వాని జువ్వ, అబ్బాయితో అమ్మాయి చిత్రాల్లో నటించింది. మరి ఈ భామ భగవంత్ కేసరిలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇప్పటివరకు రాయలసీయ యాసలో అభిమానులను ఎంటర్టైన్ చేసిన బాలకృష్ణ.. తాజా ప్రాజెక్టో తెలంగాణ యాసలో వినోదాన్ని పంచబోతున్నాడు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యాన్ప సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. అఖండ, వీరసింహారెడ్డి చిత్రాలకు గూస్ బంప్స్ తెప్పించే బీజీఎం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన ఎస్ థమన్ మరోసారి సంగీతం అందిస్తున్నాడు.

ఆదిపురుష్ మేకర్స్‌పై అలహాబాద్ హైకోర్టు చురకలు

ప్రభాస్ టైటిల్ రోల్లో నటించిన చిత్రం ఆదిపురుష్ . ఓం రౌత్ డైరెక్షన్‌లో మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం పురాణేతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కింది. అయితే ఆదిపురుష్‌లో చూపించిన పాత్రలు ఒరిజినల్ రామాయణంలోని పాత్రలను కించపరిచేలా ఉన్నాయని, సినిమాపై నిషేధం విధించాలని అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే.

ఆదిపురుష్ మతపరమైన మనోభావాలను దెబ్బ తీస్తోందని వస్తున్న ఆరోపణలపై, ప్రేక్షకులను ఆగ్రహానికి గురిచేసిన డైలాగ్లపై అలహాబాద్ హైకోర్టు సినిమా నిర్మాతలను ప్రశ్నించింది. ఈ కేసులో సహ-రచయిత మనోజ్ ముంతాషీర్ శుక్లాను భాగస్వామిగా చేయాలని ఆదేశించిన కోర్టు.. ఈ మేరకు మనోజ్ ముంతాషీర్కు నోటీసులు జారీ చేసింది. వారంలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

సెన్సార్ బోర్డ్ తన బాధ్యతను నెరవేర్చిందా..?

రామాయణం మనకు ఆదర్శం. ప్రజలు ఇంటి నుండి బయలుదేరే ముందు రామచరితమానస్ని చదువుతారు. సినిమాలోని సంభాషణల తీరు పెద్ద సమస్య. సినిమాలు కొన్ని విషయాలను టచ్ చేయకూడదని కోర్టు పేర్కొంది. హిందూ మతానికి చెందిన ప్రజలు చాలా సహనంతో ఉంటారు.. దీనిని కూడా పరీక్షిస్తారా? అంటూ ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది.సెన్సార్ బోర్డ్ అని పిలవబడే ఫిల్మ్ సర్టిఫికేషన్ అథారిటీ తన బాధ్యతను నెరవేర్చిందా.. అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. సినిమా చూసి ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండటం విశేషం. ఏమీ కాదన్నట్లుగా సినిమాలో హనుమంతుడిని, సీతను చూపించారు. ఈ అంశాలను మొదటినుంచీ తొలగించాల్సింది. సినిమాలో కొన్ని సన్నివేశాలు (అడల్ట్)గా అనిపించాయి. ఇలాంటి సినిమాలను చూడటం చాలా కష్టం. ఇది చాలా తీవ్రంగా పరిగణించే విషయం. సెన్సార్ బోర్డు దీనిపై ఏమి చేసిందని కోర్టు ప్రశ్నించింది. సినిమాలో అభ్యంతరకరమైన డైలాగులను తొలగించామని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలియజేశారు. ఈ వివరణపై



కోర్టు స్పందిస్తూ.. అదొక్కటే పనికిరాదని.. సీన్లు ఏం చేస్తారనే దానిపై సూచనలు తీసుకోండి. అప్పుడు తాము చేయాలనుకున్నది తప్పకుండా చేస్తాం.. ఒకవేళ సినిమా స్క్రీనింగ్ నిలిచిపోతే.. ప్రేక్షకుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. కాబట్టి ఉపశమనం లభిస్తుంది.. అని కోర్టు పేర్కొంది. ఈ కేసులో నేడు తదుపరి విచారణ కొనసాగనుంది.

కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ లుక్‌కి డేట్ ఫిక్స్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రధాన పాత్రలో నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా కెప్టెన్ మిల్లర్ కొంతకాలంగా రూపొందుతోంది. టీమ్ నుండి ఎలాంటి అప్డేట్లు లేకపోవడంతో ధనుష్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ధనుష్ అభిమానులందరికీ ఇక్కడ సంతోషకరమైన వార్త ఉంది. మేకర్స్ సోషల్ ప్రొఫైల్‌కు తీసుకెళ్లారు. జూన్ 30 న ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.నివేదికల ప్రకారం, జూలైలో టీజర్ను విడుదల చేయనున్నారు మేకర్స్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శివ రాజ్కుమార్, సందీప్ కిషన్, ప్రియాంక మోహన్, నివేదిత సతీష్ మరియు ఆర్ఆర్ఆర్ ఫేమ్ ఎడ్వర్డ్ సోనెన్బ్లిక్ లు కీలక పాత్రలు పోషించారు. కెప్టెన్ మిల్లర్ను సత్యజ్యోతి ఫిలింస్ బ్యాంక్ రోల్ చేస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.